بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి 6 సంచిక 24

వార్షిక చందా 575/-రూ॥

17 జూన్, 2021 క్రీ. శ. 17 ఎహ్సాన్ 1400 హి. శ.

06 జుల్ ఖఅదా 1442 హి. ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَقَدۡ کَفَرَ الَّذِیۡنَ قَالُوۡۤا اِنَّ اللّٰہَ ھُوَ الۡمَسِیۡحُ ابۡنُ مَرۡیَمَ ؕ قُلۡ فَمَنۡ یَّمۡلِکُ مِنَ اللّٰہِ شَیۡـًٔا اِنۡ اَرَادَ اَنۡ یُّھۡلِکَ الۡمَسِیۡحَ ابۡنَ مَرۡیَمَ وَاُمَّہٗ وَمَنۡ فِی الۡاَرۡضِ جَمِیۡعًا (سورۃ المائدہ:18)

అనువాదం: నిశ్చయముగా మరియమ్మ కుమారుడైన మసీహ్ యే అల్లాహ్ అని పలుకువారు నిస్సందేహముగా విశ్వాస రహితులే. నీవు ఇట్లనుము: మరియమ్మ కుమారుడైన మసీహ్ ని, అతని తల్లిని, భూమిపై నున్నదంతయు అతడు నాశనమొనర్ప దలచినచో అట్టి అల్లాహ్ ను ఎదురించు శక్తి ఎవరికి గలదు?. ( మాయిదా: 18).

> మానవుడు అంతమొందునట్టి ప్రాణి. మరణం ఎప్పుడు వస్తుందో ఎవరికి తెలియదు. జీవితం అనేది నిరాధారమైన పరికరం లాంటిది. అలాంటప్పుడు తమను తాము సంస్కరించుకోవడం, విజయ మార్గాలను అన్వేషించడం ఎంతో ముఖ్యం.
>
> **ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

బటాలా తహసీల్దార్ లాలా కేశూ దాస్ గారు ఒక రోజు అనుకోకుండా ఖాదియాన్‌కు వచ్చారు. ఆ సందర్భము లోనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాంను కలవడానికి విచ్చేవారు. అపై ఇలా అన్నారు: సాధువులను కలవాలనే ఆకాంక్ష నాకు చాలా అధికముగా ఉంటుంది. ఆ ఆకాంక్ష వలన నేను ఈ రోజు మిమ్ములను కలవడానికి వచ్చాను అందుకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు:

ఎలాంటి సందేహమే లేదు. ఒకవేళ మీ మనస్సులో సాధు సజ్జనులను కలవాలనే అభిమానమే లేకున్నచో ఈ రోజు మీరు నా వద్దకు ఎందుకు వచ్చేవారు?. ఒక ప్రాపంచికుడికి ప్రపంచం నుండి వేరుగా చాటుగా మనుగడ సాగించే ఒకవ్యక్తి వద్దకు రావలసిన అవసరం ఏమి వచ్చింది?. పరస్పర అనుబంధము తప్పని విధి. వాస్తవమేమనగా, మానవుడు అంతమొందునట్టి ప్రాణి. మరణం ఎప్పుడు వస్తుందో ఎవరికి తెలియదు. జీవితం అనేది నిరాధారమైన పరికరం లాంటిది. అలాంటప్పుడు తమను తాము సంస్కరించుకోవడం, విజయ మార్గాలను అన్వేషించడం ఎంతో ముఖ్యం. కాని ఇప్పుడు కనిపిస్తున్న దేమనగా, ప్రపంచీకులు తమ ప్రాపంచికతలో ఎంతగా మునిగిపోయారనగా, వారికి పరలోకపు ఆలోచన, చింతనయే లేవు. దేవుడిని ఎంతగా విస్మరించరానగా, దేవుడు అనేవాడు ఒకడున్నాడు అనే ఆలోచనయే లేదు. ప్రపంచపు ప్రజల విశ్వాసము ఇంతటి బలహీన స్థాయికి పడిపోయినందునే నేను విశ్వాసాన్ని స్థిరపర్చి, అజేయుడైన దైవాన్ని పొందు మార్గాన్ని మీకు తెలియపర్చుటకు అల్లాహ్ తాలా నన్ను ఈ కాలములో అవతార పురుషుడిగా పంపినాడు. ఇది దేవుని సాధారణ సృష్టి ధర్మము. సాధుగుణంను, దైవతత్వంను కల్గియుండని అనేకులు, న్యాయబద్ధత, దార్శనికత అంటే తెలియనివారు నేను అసత్యుడనని, మోసగాడినని నిందలు మోపారు. అన్ని విధాలుగా నన్ను బాధించుటకు, దు:ఖించుటకు ప్రయత్నించారు. అవిశ్వాసుడనే ఫత్వాలు జారి చేసి ముసల్మానులలో దురాభిప్రాయాలను కల్పించారు. వాస్తవానికి భిన్నమైన కథనాలను ప్రభుత్వం ముందు వినిపించి ప్రభుత్వాన్ని రెచ్చగొట్టుటకు ప్రయత్నించారు. అసత్య వ్యాజ్యాలు నడిపించారు. దూషించారు. హత్య చేయుటకు కూడ ఏర్పాట్లు చేసుకున్నారు. వారు నా పతనానికి ఏ ఒక్క మార్గంను కూడ వదలలేదు. కాని నా దేవుడు ఎల్లప్పుడు నాకు తోడుగానే ఉన్నాడు. అతడే నాకు వ్యతిరేకులు దుశ్చర్యలు, దుర్మార్గములను గూర్చి తెలియ పర్చుతూ వారి అంతంను గూర్చి ముందే తెలియజేశాడు. అతడు నాకు చాలా కాలం క్రితం తెల్పినట్లుగానే చివరికి వ్యతిరేకల పరిస్థితి అయ్యింది. కొందరికి అల్లాహ్ తాలా సాధుగుణాన్ని, దార్శనికతను, విశ్వాసతేజస్సును అనుగ్రహించాడు. కావున వారు నన్ను గుర్తించారు, అపై దేవుడు నాకు అనుగ్రహించిన దివ్యదృష్టి, దైవజ్ఞానం నుండి తేజస్సును పొందుటకు నా సన్నిధిలో ఏకమైయ్యారు. వారిలో గొప్పగొప్ప పండితులు ఉన్నారు, గ్రాడ్యుయేట్స్, న్యాయవాదులు, డాక్టర్లు, ప్రభుత్వ ఉన్నత అధికారులు, వ్యాపారస్తులు, భూస్వాములతో పాటు సాధారణ ప్రజలు కూడ ఉన్నారు.

కాని దురదృష్టమేమనగా, ఈ అజ్ఞాన వ్యతిరేకులు చివరికి నేను వినిపిస్తున్న ఒక్క సత్యవాక్కును కూడ శ్రద్ధతో వినడానికి సిద్ధముగా లేరు. వారు ఇలాంటి ఉత్తమ గుణాలు ఎక్కడున్నాయి?.

> ఎవరైతే ప్రాపంచిక అన్వేషణలో ఉంటారో వారు ఎంత స్థాయికి ఎదిగినా కూడ వారిలో అంతే ఆవేదన, చింతన పెరుగుతుంది. కాని వారు దేవుని వైపు మరలినప్పుడు, అతడు దేవుని వైపు ఎంత శ్రద్ధను కనబర్చుతే అంతే స్థాయిలో మనశ్శాంతిని పొందుతాడు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు రఅద్ 29 సూక్తి **అల్లజీన ఆమనూ వతత్‌మిన్ను ఖులూబుహుం బిజిక్‌రిల్లాహి అలా బిజిక్‌రిల్లాహి తత్‌మ ఇన్నుల్ ఖులూబ్** ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

ప్రజలు ధనమును సంపాదిస్తుంటారు, ప్రభుత్వాలను నడుపుతుంటారు. వారికి ఉత్తమ సంతానం కల్గుతుంది, మంచి భార్యలు లభిస్తుంటారు, మంచి మిత్రులు ఉంటారు, వ్యాపారంలో లాభాలు చేకూరుతుంటాయి. వ్యవసాయంలో అధిక దిగుబడి వస్తుంది. విజ్ఞానంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారు. ఒక విధముగా చెప్పదలచినచో అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుంటారు. అయినా కూడ వారికి మనశ్శాంతి లభించదు. వారి ఒక కోరిక నెరవేరగానే మరో రెండు బాధను కల్గించు కోరికలు వారి మనస్సులో కల్గుతాయి. ఫలితముగా వారు దేనినైతో కోరుకున్నారో అది ఇంకా నెరవేరలేదనే చింతన వారిని ఎల్లప్పుడు వెంటాడుతూనే ఉంటుంది. ఒక బాలుడు తన తల్లిని తప్పిపోయినప్పుడు ఆకలి తీర్చుకొనుటకు ఒకరి చాతి నుండి మరొకరి చాతికి మారుతుంటాడు కాని ఆ బాలుడికి ఎక్కడ కూడ సంతృప్తి కలుగదు. ఎందుకనగా ఆ బాలుడు ఎవరి కోసమైతే అన్వేషిస్తున్నాడో వారు దొరకలేదు. అనగా అతడి కన్న తల్లి అతడికి ఇంకా దొరకలేదు. ఈ ప్రాపంచిక ప్రగతిని సాధించాలని ప్రయత్నించు ప్రజల స్థితి కూడ ఇలాగే ఉ టుంది. (8వ పేజిలో చదువుము)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మృతదేహాన్ని ఖననం చేసిన తరువాత కూడ సమాధిపై జనాజ నమాజ్ చదవడం:-

(1337) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: మస్జిద్ ఆవరణంలోనే నివాసం ఉంటున్న ఒక నల్లజాతి వ్యక్తి, మరొక కథనములో నల్లజాతి మహిళ అని గలదు. ఆ మహిళ మస్జిద్‌లో ఊడుస్తూ ఉండేది. అనుకోకుండా ఆ మహిళ మృతి చెందినది. కాని ఆమే మరణించిన విషయాన్ని ఎవరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయలేదు. ఆ మహిళకు ఏమైంది? కనిపించడం లేదు అని ఒకరోజు హుజూర్ (స) స్వయముగా ఆ మహిళను గూర్చి అడిగితెలుసుకున్నారు. అనుచరులు ఆ మహిళ మృతి చెందినదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపారు. అందుకు హుజూర్ (స) ఆ విషయం నాకు ఎందుకు తెలుపలేదు? అని ప్రశ్నించారు. అందుకు అనుచరులు జరిగిన విషయం మొత్తాన్ని వివరించారు. (హజ్రత్ అబూహురైరహ్ రజి) మరల ఇలా అన్నారు: ప్రజలు ఆ మహిళను తక్కువగా చూశారు. కాని హుజూర్ (స) నాకు ఆ మహిళ సమాధిని చూపించండి అని కోరారు. (హజ్రత్ అబూహురైరహ్ రజి మరల ఇలా అన్నారు) ఆ తరువాత హుజూర్ (స) ఆమే సమాధి వద్దకు వెళ్ళి అక్కడ జనాజ నమాజ్‌ను చదివించారు.

⌑ హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు: విభిన్న భేదాభిప్రాయాలు ఉన్నటువంటి సమస్యలలో ఈ సమస్య ఒకటి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపినందున ఇలా చేయడం సబబే అని జమ్‌హూర్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాని ఇమాం మాలిక్ (రహ) మరియు నఖ్ఇ (రహ)ల దృష్టిలో ఒకవేళ జనాజ నమాజ్ చదవకుండా సమాధి చేసినచో ఇలా తరువాత కాలంలో కూడ జనాజ నమాజ్ చదవడంను సబబుగా పేర్కొన్నారు. ఇతర పరిస్థితులలో సబబు కాదని తెలిపారు. ఇమాం అబూ హనీఫా (రహ) మరియు ఇమాం షాఫి (రహ్మ) లు మాత్రం సమీపం బంధువులు మరియు వారసులకు ఇలా చదవడానికి అనుమతిని ఇచ్చారు. ఎందుకనగా వారు జనాజలో పాల్గొనడం ఒక బాధ్యత అని వీరి అభిప్రాయం. (సహీ బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రయిటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. వారు రజి పాల్గొన్నటు వంటి యుద్ధాలు మరియు సైనికదాడులను గూర్చి నేడు ప్రస్తావించడం జరుగుతుంది. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలతో పాటు ఇతర అన్నియుద్ధాలలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. అదే విధముగా అనేక సైనిక దాడులలో కూడ పాల్గొన్నారు.

బదర్ యుద్ధం తరువాత ముసల్మానులు ఖైదీలను పట్టుకున్నప్పుడు ఈ ఖైదీల విషయంలో మీ అభిప్రాయం ఏమిటి? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకున్నప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ ప్రమాణం! నా అభిప్రాయమేమనగా, మీరు వారిని మాకు అప్పగించండి. మేము వారి తలలను నరికివేస్తాము అని సలహా ఇచ్చారు.

హజ్రత్ ఉమర్ రజి కుమార్తె హజ్రత్ హఫ్సా రజి భర్త బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. యుద్ధంలో నెలకొన్న పరిస్థితుల వలన తిరుగు ప్రయాణంలో వారు అనారోగ్యమునకు గురై కొన్ని రోజుల తరువాత మృతి చెందారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సారజిను వివాహం చేసుకున్నారు.

మానవ జాతిలో సగభాగమైన కొన్ని ప్రాంతాలలో అధికముగా ఉన్నటు వంటి మహిళ లోకానికి శిక్షణ తరగతులను, విద్యాబుద్ధులను నేర్పించడం కొరకు, ఇస్లాం సందేశాన్ని సులువుగా వ్యాపింప జేయడంలో కీలకప్రాత పోషించడానికి అనుకూలముగా తీర్చిదిద్దుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ వివాహంలు చేసుకోవలసిన అవసరం ఏర్పడినది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం కొంత మంది అనుచరులతో కలసి పర్వతపు పై భాగానికి చేరుకొను చుండగానే అవిశ్వాసుల సైన్యం దాడి చేసింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో **అల్లాహుమ్మ ఇన్నహు లా యన్‌బఘి లహుం అన్‌య్యఅలూనా** ఓ అల్లాహ్! ఆ అవిశ్వాసులను మా వరకు రానివ్వకుము దుఆ చేశారు. అప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కొంత మంది ముహాజిర్ అనుచరులతో వారిని ఎదురించుటకు వెళ్ళి వారిని పరిగెత్తించి పరిగెత్తించి పారిపోవునట్లు చేశారు.

ఉహద్ యుద్ధం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నారు. దాంభికులు, యూదులు సంబరాలు చేసుకున్నారు. ముసల్మానులను తిట్టినారు. అంతేగాక ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సామ్రాజ్యంను కోరుకుంటున్నారని, నేటి వరకు ఏ ప్రవక్త చూడని నష్టాన్ని ముహమ్మద్ ప్రవక్త చూశారని, స్వయముగా గాయపడడమే గాకుండా అనుచరులను కూడ గాయాపాలు చేశారని, మీ మృతులు ఒకవేళ మాతో ఉన్నట్లైయితే వారు ఇలా ఎన్నడు కూడ మృతి చెందక పోయిఉండే వారని చులకనగా మాట్లాడారు.

పీడిత ఫలస్తీనీయులల కొరకు దుఆలు చేయండని నేను గత వారం కూడ తెలియజేశాను. ప్రస్తుతం యుద్ధం ముగిసిన కూడ మనం చరిత్రను చూసినచో కొంత కాలం తరువాత ఎక్కడి నుండో ఒక చోటు నుండి, ఏదో ఒక విధముగా, ఏదో ఒక కారణంను చూపిస్తూ, శత్రువులు ఆయా పీడిత ఫలస్తీనీయులపై మరల దౌర్జన్యం చేయుటకు ప్రయత్నిస్తుంటారని అర్థమవుతుంది. ఇందుకు ఏదో ఒక కారణంను చూపుతారు. అల్లాహ్ తాలా ఫలస్తీనీయులను కరుణించుగాకా!.

ఈ రోజు కొంత మంది మృతులను గూర్చి తెల్పివారి జనాజ చదువించాలి కావున మొదటి జనాజా ఖురైషీ ముహమ్మద్ ఫజ్లుల్లాహ్ నాయిబ్ నాజిర్ ఇషాఅత్ ఖాదియాన్ గారిది. వీరు ఏప్రిల్ 27వ తేదీన మృతి చెందారు. రెండవ ప్రస్తావన సయ్యద్ బషీరుద్దీన్ అహ్మద్ ముబల్లిఘ్ సిల్సిలహ్ గారిది. వీరు కూడ ఖాదియాన్ నివాసులే. 83 సం॥ల వయసులో సహజ మృత్యువు పొందిరి. మరో ప్రస్తావన బషారత్ అహ్మద్ హైదర్ జీవిత సమర్పితులు గారిది. వీరు ఫైజ్ అహ్మద్ షానహ్ గారి కుమారులు. 71 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. మరో ప్రస్తావన గౌ॥ డాక్టర్ ముహమ్మద్ అలీ ఖాన్ అమీర్ అహ్మదియ్యా జమాఅత్ జిల్లా పెషావర్ గారిది. వీరు 67 సం॥ వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.అల్లాహ్ తఆలా వీరందరికి అనగా ఈ మృతుల సంతానమునకు, సంబంధీకులకు సహనము, ధైర్యము ప్రసాదించుగాక! వీరందరి స్థాయి అంతస్థులను పెంచుగాక; క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 21 మే 2021, ( 21 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు ప్రస్తావన కొనసాగుచున్నది. వారు రజి పాల్గొన్నటు వంటి యుద్ధాలు మరియు సైనికదాడులను గూర్చి నేడు ప్రస్తావించడం జరుగుతుంది. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి బదర్ మరియు ఉహద్ యుద్ధాలతో పాటు ఇతర అన్నియుద్ధాలలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. అదే విధముగా అనేక సైనిక దాడులలో కూడ పాల్గొన్నారు. కొన్ని సైనిక దాడులకు స్వయముగా వారు రజికూడ నాయకత్వం వహించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 206, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012).

బదర్ యుద్ధం కొరకు ప్రయాణిస్తున్నప్పుడు అనుచరుల వద్ద కేవలం 70 ఒంటెలు మాత్రమే ఉన్నాయి. అందుకోసమే ఒక్కొక్క ఒంటెను ముగ్గురు ముగ్గురు పంచుకొని, ఒకరి తరువాత మరొకరుగా వాటిపై ప్రయణాలు చేశారు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిలు ఒకే ఒంటెపై ఒకరితరువాత మరొకరుగా ప్రయాణం చేశారు. (సీరతుల్ హల్బియా, బాబ్ జికర్ ముఘాజియ సంపుటి 2, పుట 204, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002)

బదర్ ప్రాంతాన్ని చేరుకోవడం కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరిన విషయంను గూర్చి ఈ విధముగా కథనాలు గలవు. సిరియా నుండి వస్తున్న అబూసుఫ్యాన్ యొక్క వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలు దేరినారు. ముసల్మానుల ఈ సైనిక బృందం మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి సఫ్రా లోయకు చేరువలో ఉన్న జాఫ్రాన్ ప్రాంతమునకు చేరుకోగానే ఖురైష్‌లు తమ వ్యాపార బృందాన్ని కాపాడుకోవడానికి మక్కా నుండి బయలుదేరిన విషయం హుజూర్ (స)కు తెలిసింది. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రజికు మక్కా నుండి ఎంతో వేగవంతముగా ఒక సైన్యం వస్తున్నదనే విషయాన్ని తెలిపి ఈ విషయంలో ఏమి చేద్దాం?, సైన్యానికి బదులుగా వ్యాపార బృందాన్ని ఎదురించుటకు మీరు ఇష్టపడుచున్నారా? అని వారి అభిప్రాయాలను సేకరించ సాగారు. అందుకు అనుచరులు అవును అని సమాధానం ఇచ్చారు. అనగా ఒక బృందం వారు మాత్రం మేము సైన్యాన్ని ఎదురించుటకు బదులు వ్యాపార బృందాన్ని ఎదురించడం మంచిదని తమ అభిప్రాయాన్ని తెలిపారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ సమయంలో మరొక బృందం " ఒకవేళ మీరు యుద్ధం జరుగుతుందని తెల్పినచో మేము యుద్ధానికి అనుగుణముగా సిద్దమై వచ్చేవారము, కాని మేము కేవలం వ్యాపార బృందాన్ని అడ్డుకోవాలనే ఆలోచనతోనే వచ్చాము" అని విన్నవించుకున్నారు.మరొక కథనములో ఈ విధముగా గలదు. కొందరు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు శత్రువులను వదిలి పెట్టి వ్యాపార బృందంను అడ్డుకోవడమే ఉత్తమము అని తమ అభిప్రాయాన్ని వినిపించారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ముఖములో ఆగ్రహపు చాయలు కనిపించసాగాయి. హజ్రత్ అబూ అయ్యూబ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఈ ఆగ్రహపు కారణం వలనే ఈ సూక్తి అవతరించినది.

كَمَآ أَخْرَجَكَ رَبُّكَ مِنْۢ بَيْتِكَ بِالْحَقِّ وَإِنَّ فَرِيْقًا مِّنَ الْمُؤْمِنِيْنَ لَكٰرِهُوْنَ

(అల్ అన్‌ఫాల్: 6) అనగా మీ సంరక్షకుడు మిమ్ములను సత్యం కోసం మీ గృహాల నుండి బయటికి తీసుకవచ్చాడు, కాని విశ్వాసులలో ఒక వర్గం ఈ విషయాన్ని నిశ్చయముగా ఇష్టపడలేదు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి నిలబడ్డారు, ఎంతో గొప్పుగా ఉపన్యసించారు. హజ్రత్ ఉమర్ రజి నిలబడ్డారు. ఎంతో గొప్పుగా ఉపప్యసించారు. ఆ తరువాత మిఖ్దాద్ రజి నిలబడ్డారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ తాలా మీకు ఏ విషయం వైపు సూచించునో ఆ విషయాన్నే మీరు ఎంచుకోండి. నిశ్చయముగా మేము మీకు

తోడుగానే ఉంటాము. దేవుని ప్రమాణం! మేము బనీ ఇస్రాయీలీలు హజ్రత్ మూసా (అ)తో అన్నట్లుగా فَاذْهَبْ اَنْتَ وَ رَبُّكَ فَقَاتِلَاۤ اِنَّا هٰهُنَا قٰعِدُوْنَ (మాఇదహ్: 25) అనగా నీవు, నీ దైవం ఇద్దరు వెళ్ళి యుద్ధం చేయండి, మేము ఇక్కడే కూర్చొని ఉంటాము అని సమాధానం ఇవ్వము. మాలో ప్రాణము ఉన్నంత వరకు మీతోనే కలసి పోరాడుతాము అని కూడ వారు తెలిపారు. (సీరతుల్ హల్బియా, బాబ్ జికర్ ముఘాజి, సంపుటి 2, పుట 205-206, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002) (ప్రాంగ్ సీరత్, పుట 125).

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు: బదర్ యుద్ధం తరువాత ముసల్మానులు ఖైదీలను పట్టుకున్నప్పుడు ఈ ఖైదీల విషయంలో మీ అభిప్రాయం ఏమిటి? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఓ దైవ ప్రవక్త! వీరిలో మా పిన్నానలు మరియు బంధువులే ఉన్నారు. కావున నా అభిప్రాయం మేరకు వారి నుండి పరిహారంను తీసుకొని వారిని వదలి వేసినచో చాలా లాభము చేరుకును. బహుశా అల్లాహ్ తాలా వారికి ఇస్లాంను స్వీకరించుటకు మార్గదర్శకం చేయవచ్చును అని సలహా ఇచ్చారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఇబ్నే ఖత్తాబ్! నీ అభిప్రాయము ఏమిటి? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అలా కాదు, ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ ప్రమాణం! అబూబకర్ రజి అభిప్రాయమును నేను ఏకీభవించడంలేదు. నా అభిప్రాయమేమనగా, మీరు వారిని మాకు అప్పగించండి. మేము వారి తలలను నరికివేస్తాము. అలీ రజికి అఖీల్‌ను అప్పగించి అతని తల నరకమని చెప్పండి, నాకు ఫలాన వ్యక్తిని అప్పగించండి. అతడు నాకు వరుసకు బంధువు అవుతాడు, కావున నేను అతని తలను నరికివేస్తాను. పైగా అతడు అవిశ్వాసుల నాయకుడని విన్న వించుకున్నారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజి అభిప్రాయమునకు ప్రాధాన్యతనిచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నా అభిప్రాయానికి ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వలేదని తెలిపారు. మరుసటి రోజు నేను వచ్చేవరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి కూర్చొని ఏడుస్తున్నారు. అందుకు నేను వారితో ఓ రసూలుల్లాహ్! మీరు మరియు మీ మిత్రుడు ఏ కారణం చేత ఏడుస్తున్నారో చెప్పండి! ఒకవేళ నాకు కూడ ఏడుపు వచ్చినచో నేను కూడ ఏడుస్తున్నాను, లేనిచో చివరికి మీ బాధలోనైన పాల్గొంటాను అని అడిగాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఏడ్చుటకు గల కారణం ఏమిటనగా, మీ మిత్రుడు పరిహారం తీసుకొని ఖైదీలను వదిలి వేయమని సలహా ఇచ్చాడు కదా!, నాకు ఆ ఖైదీల శిక్ష ఆ వృక్షము కంటే చాలా దగ్గరగా ఉన్నది అని తెలపడం జరిగింది. అప్పటికి ఆ వృక్షం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమీపంలోనే ఉన్నది. ఆ తరువాత అల్లాహ్ తాలా ఈ సూక్తి ని అవతరింపజేశాడు అని తెలిపారు.

مَا كَانَ لِنَبِيٍّ اَنْ يَّكُوْنَ لَهٗۤ اَسْرٰى حَتّٰى يُثْخِنَ فِى الْاَرْضِ (అన్‌ఫాల్:68) అనగా భూమండలంపై రక్తపాతం చిందకుండా అనగా యుద్ధం చేయకుండా ఖైదీలుగా పట్టుకోవడం దైవ ప్రవక్తలలో ఎవరికి సమంజసం కాదు. ఆ తరువాత రెండు సూక్తులను వదిలి చూసినచో మరల ఈ సూక్తి గలదు. ఫకులూ మిమ్మాఘనిమ్‌తుం హలాలన్, తయ్యిబన్. (అన్‌ఫాల్:70) అనగా ఏ యుద్ధ సంపదను మీరు పొందుతారో అందులో నుండి కూడ అనుమతించబడినది, పవిత్రమైనది మాత్రమే తినండి. మొత్తానికి అల్లాహ్ తాలా వారి కోసం యుద్ధ సంపదకు అనుమతినిచ్చాడు. ఇది ముస్లింకు చెందిన కథనము. ఇది సహి ముస్లింకు చెందినది. (సహి ముస్లిం, కితాబుల్ జిహాద్ వల్ యసీర్, బాబ్ అల్ ఇమ్‌దాది బిల్ మలాఇకతి, హదీస్ 4588)

ఈ హదీస్‌కు చెందిన ప్రారంభపు పదాలు ఈ విధముగా గలవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి ఇరువురు ఏడుస్తూ కూర్చున్నారు అని ఉన్నవి. ఆ తరువాత ఖుర్ఆన్ మజీద్ సూక్తులు గలవు. వీటిలో పేర్కొనబడిన విషయం సందిగ్ధముగా ఉన్నది, పూర్తి వివరముగా లేదు. విషయం స్పష్టముగా తెలియడం లేదు. మొత్తానికి ఈ కథనాన్ని సరైనదిగా భావించి అనేక మంది చరిత్రను లిఖించువారు, జీవిత కథనాలు రచించువారు, విశ్లేషకులు ఏ విధముగా పేర్కొన్నారనగా, బదర్ యుద్ధ ఖైదీలనుండి పరిహారం తీసుకొని వదిలి వేయాలని తీసుకున్న నిర్ణయం పట్ల అల్లాహ్ తాలా అయిష్టతను వ్యక్తపరిచాడని, హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయమును ఇష్టపడినాడని పేర్కొనడం జరిగింది. ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్రను రచించు ఒక రచయిత హజ్రత్ ఉమర్ రజి ఏ ఏ అభిప్రాయాల మేరకు ఏ ఏ ఖుర్ఆన్ సూక్తులు అవతరించబడ్డాయి అనే ఒక ప్రత్యేక భాగాన్నే ఏర్పాటు చేశాడు. వాటిలో ఒకటిగా ఈ ఘటనను కూడ పొందుపర్చడం జరిగింది. అనగా బదర్ యుద్ధ ఖైదీల విషయంలో అల్లాహ్ తాలా హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయాన్ని ఇష్టపడ్డాడు అని పేర్కొన్నాడు. కాని ఇది కూడ సందిగ్ధముగానే ఉన్నది. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ కథనములో స్పష్టమైన వివరణ లేదు. జీవిత చరిత్ర రచయితలకు, విశ్లేషకులకు ఈ విషయంలో పొరపాటు జరిగింది. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ప్రచురణ కాని ఒక విశ్లేషణకు చెందిన నోట్స్ నుండి ఒక నోట్‌ను నేను సేకరించాను. ఆ నోట్ ఈ కథనాన్ని రద్దుచేస్తుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి చేసిన విశ్లేషణయే సరైనది. అనవసరముగా హజ్రత్ ఉమర్ రజి స్థాయిని గౌరవాన్ని పెంచడానికి ఇలాంటి ఒక కథనాన్ని రూపకల్పన చేయవచ్చును లేదా ఆ కథనాన్ని అర్థం చేసుకోవడంలో పొరబడి ఉండవచ్చును. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: అల్ అన్ఫాల్ అధ్యాయములోని 68వ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: ఇస్లాం కంటే ముందు అరబ్‌లో ఒక సాంప్రదాయం ఉండేది. దురదృష్టకరమైన విషయమేమనగా నేటికి ప్రపంచంలోని కొన్ని దేశాలలో ఈ సాంప్రదాయం కొనసాగుచున్నది. అదేమనగా, యుద్ధం జరుగకపోయినను, సైనిక దాడులు జరుగకున్నను శత్రువులను ఖైదీలుగా పట్టుకొని వారిని బానిసలుగా చేసుకుంటున్నారు. ఈ సూక్తి అట్టి నీచమైన సాంప్రదాయాన్ని ఖండిస్తున్నది. అంతేగాకా కేవలం యుద్ధం జరిగినపుడు లేదా సైనిక దాడులు జరిగిన తరువాత మాత్రమే శత్రువులను ఖైదీలుగా పట్టుకోవాలని ఎంతో స్పష్టముగా తెలియజేస్తుంది. ఒకవేళ యుద్ధం జరగనిచో ఎవరిని కూడ ఖైదీలుగా పట్టుకోకూడదు. కాని ఈ సూక్తిని విషయంలో చాలా తప్పుడు విశ్లేషణ చేశారు. ఆ క్రమంలోనే ఇలా లిఖించారు. బదర్ యుద్ధ సమయంలో ముసల్మానులకు కొందరు మక్కా ప్రజలు ఖైదీలుగా పట్టుబడినప్పుడు వారిని ఏం చేద్దాం? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ప్రశ్నించగా, హజ్రత్ ఉమర్ రజి వారిని హత్య చేయాలని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు, కాని హజ్రత్ అబూబకర్ రజి మాత్రం పరిహారంనకు బదులుగా వారిని వదిలి వేద్దాం అని తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఈ క్రమంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి అభిప్రాయాన్ని అమలు పరిచారు. ఇది అన్ఫాల్‌కు చెందిన 68వ సూక్తి. مَا كَانَ لِنَبِيٍّ اَنْ يَّكُوْنَ لَهٗۤ اَسْرٰى حَتّٰى يُثْخِنَ فِى الْاَرْضِ అనగా, భూమిపై భీకరమైన యుద్ధం చేయనిదే బందీలు చేయడం ఏ సందేశహరుడికి తగదు.

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: ఈ అంశంలో తీసుకోబడిన అభిప్రాయాలలో హజ్రత్ అబూబకర్ రజి అభిప్రాయము ఒక విధముగా, హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయము మరొక విధముగా ఉన్నది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి అభిప్రాయముతో ఏకీభవించారు. పరిహారం తీసుకొని వారిని వదిలి వేయడం జరిగింది. కాని (విశ్లేషకులు మాత్రం) ఈ సూక్తి అవతరించగానే అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించిన విధానమును ఇష్టపడలేదని, ఖైదీలను హతమార్చవలసింది, పరిహారం తీసుకొని వదిలి పెట్టి ఉండకూడదని పేర్కొన్నారు. ఇలా తబ్రానీలో విశ్లేషించడం జరిగింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు: తబ్రానీ విశ్లేషణ సరైనది కాదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా, పరిహారం తీసుకొని ఖైదీలను వదిలి వేయకూడదని అప్పటి వరకు అల్లాహ్ తాలా ఎలాంటి ఆదేశాలను జారి చేయలేదు. అందుకే పరిహారం స్వీకరించినందున ఎలాంటి తప్పును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆపాదించరాదు. రెండవ విషయమేమనగా ఇంతకు ముందు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నఖ్‌లా అనే ప్రాంతంలో పట్టుబడిన ఇద్దరు ఖైదీల నుండి పరిహారం తీసుకొని వారిని వదిలి వేశారు. అల్లాహ్ తాలా హుజూర్ (స) ఇట్టి చర్యను ఏమాత్రం అయిష్టపడలేదు. మూడవ విషయమేమనగా ఈ రెండు సూక్తులు మరియు ముందుకు వెళ్ళాక యుద్ధ సంపద నుండి నీకు లభించిన దానిలో పవిత్రమైన పావనమైన వాటిని తినండి అని అనుమతి కూడ ఇవ్వడం జరిగింది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిహారం తీసుకున్నందుకు అల్లాహ్ తాలా అయిష్టత చూపినాడని, కాని యుద్ధంలో లభించినందున సంపద లభించునో అది పవిత్రమైనది, పావనమైనదిగా పేర్కొంటాడని ఏ ఒక్కరు కూడ ఊహించలేరు. అందుకోసమే పైన పేర్కొనబడిన విశ్లేషణ సరైనది కాదు. అసలైన విశ్లేషణ ఏమిటనగా, ఈ సూక్తిలో ఒక సాధారణమైన చట్టాన్ని పేర్కొనడం జరిగింది అదేమనగా, భీకర యుద్ధం జరిగినప్పుడు లేదా శత్రువులపై పోరాడి వారిపై విజయం సాధించినప్పుడు మాత్రమే శత్రువులను ఖైదీలుగా బంధించాలి. (దర్స్ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి (ప్రచురణ కానిది) సూరత్ అన్‌ఫాల్, రిజిష్టర్ నెం 36, పుట 968-969).

విశ్లేషకులలో ప్రముఖులైన అల్లామా ఇమాం రాజి మరియు ముఅరుఫత్ జీవిత చరిత్ర కారులు అల్లామా షిబ్లి నుఉమానిలు కూడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి విశ్లేషణనే ఏకీభవించారు. (తఫ్సీరే కబీర్ అల్లామా ఇమాం రాజి, సంపుటి 8, భాగం 15, పుట 158. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2004) (సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం షిబ్లి నుఉమాని సంపుటి 1, పుట 194, ప్రచురణ ఆర్, జెడ్ పబ్లిషర్స్ లాహోర్ హిజ్రి 1408).

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు: మదీనా చేరుకున్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైదీలను ఏమి చేయాలి? అనే విషయంపై అభిప్రాయాలను సేకరించారు. అరబ్‌లో ఖైదీలను హత్య చేయడం లేదా జీవితాంతం బానిసలుగా మార్చుకోవడం ఒక సాంప్రదాయం. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ సాంప్రదాయం నచ్చేదికాదు. పైగా అప్పటి వరకు ఈ విషయంలో ఎలాంటి ఆదేశాలు కూడ అవతరించలేదు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి పరిహారం తీసుకొని ఖైదీలను వదిలివేయండి అని తమ అభిప్రాయమును తెలిపారు. ఎందుకనగా వీరిలో మా బంధువు మిత్రులకు

కూడ ఉన్నారు. కావున బహుశా వీరిలో నుండే రేపటి రోజులలో ఇస్లాం కోసం ప్రాణాలను అర్పించు వారు కూడ పుట్టవచ్చును కదా! అని ఆశాభావంను వ్యక్తపరిచారు. కాని హజ్రత్ ఉమర్ రజి ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. ధార్మిక విషయంలో బంధుప్రీతి ఉండకూదదని, వీరు తమ దుశ్చర్యల వలన హత్య గావించ బడుటకు అర్హులు అని, కావున నా అభిప్రాయం మేరకు వీరందరిని హత్య చేయవలెను లేదా వీరి ముసల్మాను బంధులకు వీరిని హత్య చేయమని ఆదేశించినచో బాగుంటు ందని తెలిపారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కరుణా స్వాభావికం వలన హజ్రత్ అబూబకర్ రజి అభిప్రాయము పట్ల ఇష్టమును తెల్పుచూ, హత్యకు వ్యతిరేకముగా తీర్పునిచ్చారు. ఆపై అన్యారాధులు పరిహారం చెల్లించి ఖైదీలను విడిపించుకొని పోవచ్చునని ఆదేశించారు. ఆ తరువాత ఈ విషయంను గూర్చి అల్లాహ్ తాలా ఆదేశాలను అవతరింపజేశాడు.'' ఆ దైవ ఆదేశంలో కూడ పరిహారం చెల్లించుటకు అనుమతించబడింది. అయినా కూడ అట్టి హదీస్‌ను ఆధారం చేసుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి ఏడ్చారు అని విశ్లేషణలు చేయడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుందని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తానికి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు: "కావున పై ఆదేశానుసారం ప్రతి ఖైదీకి వారి వారి స్థోమతను బట్టి ఒక వెయ్యి దిర్హముల నుండి నాలుగు వేల దిర్హముల వరకు పరిహారంను నిర్ణయించారు. ఆ విధముగా ఖైదీలందరు వదిలివేయబడ్డారు. ''

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 367–368)

హజ్రత్ ఉమర్ రజి కుమార్తే హజ్రత్ హఫ్సా రజి వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగిన విషయంను గూర్చిన ఈ విధముగా గలదు. హజ్రత్ హఫ్సా రజి భర్త బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. యుద్ధంలో నెలకొన్న పరిస్థితుల వలన తిరుగు ప్రయాణంలో వారు అనారోగ్యమునకు గురై కొన్ని రోజుల తరువాత మృతి చెందారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సారజిను వివాహం చేసుకున్నారు. ఈ విషయమును వివరముగా తెల్పునట్టి కథనము బుఖారిలో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజికుమార్తే హజ్రత్ హఫ్సా రజి తన భర్త ఖునైస్ బిన్ హుజాఫా సహ్మీను కోల్పోయారు. వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ఒకరు. కావున వారు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వలన మదీనాలో వారు మృతి చెందారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను కలిసి వారి ముందు హజ్రత్ హఫ్సా రజిను గూర్చి ప్రస్తావించుతూ, మీరు కోరుకున్నచో హఫ్సా రజిను మీకు ఇచ్చి వివాహం జరిపించుతాను అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఈ విషయంలో ఆలోచించుటకు నాకు కొంత సమయం కావాలని కోరుకున్నారు. అలా కొన్ని రోజులు గడిచిన తరువాత ఒక రోజు హజ్రత్ ఉస్మాన్ రజి ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల వలన తాను వివాహం చేసుకోకూడదని భావిస్తున్నట్లుగా హజ్రత్ ఉమర్ రజికు తెలిపారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజిను కలిసి ఒకవేళ మీరు కోరుకున్నచో హఫ్సా రజివివాహం మీతో జరిపిస్తాను అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి మౌనాన్ని దాల్చారు కాని ఎలాంటి సమాధానంను ఇవ్వలేదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: హజ్రత్ అబూబకర్ రజి ఎలాంటి సమాధానం ఇవ్వనందున నాకు హజ్రత్ ఉస్మాన్ రజి సమాధానం కంటే ఎక్కువ బాధ కల్గింది. కావున నేను కొన్ని రోజులు మౌనంగానే ఉండిపోయాను. ఆ తరువాత ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకోవడం కోసం కబురు పంపారు. అలా నేను హుజూర్ (స)తో హఫ్సా వివాహం జరిపించాను. వివాహం తరువాత హజ్రత్ అబూబకర్ రజి నన్ను కలిసి, నేను ఆ సమయంలో సమాధానం ఇవ్వకపోవడం వలన బహుశా నీకు చాలా బాధ వేసి ఉండవచ్చును కదా! అని అడిగారు. అందుకు నేను అవును బాధ వేసింది అని సమాధానం ఇచ్చాను. అప్పుడు వారు రజి ఇలా అన్నారు. వాస్తవమేమనగా మీరు నాతో హఫ్సా రజివిషయం ప్రస్తావించడానికి ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సా రజిను వివాహం చేసుకోవాలనుకున్నారు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేకుండా ఆ విషయాన్ని నేను నీకు తెలుపలేను కదా!. అందుకే నేను ఏం సమాధానం ఇవ్వాలో తెలియక మౌనంగా ఉండిపోయాను. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సా రజిను వివాహం చేసుకోవాలనుకునే విషయంను హజ్రత్ అబూబకర్ రజికు తెలియజేశారు. ఇది హుజూర్ (స) వ్యక్తిగత విషయం కావున దీనిని హుజూర్ (స)అనుమతిలేకుండా ఎవరికి తెలియ జేయకూడదు. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆలోచనను విరమించుకున్నచో నేను తప్పకుండా మీ సంబంధాన్ని స్వీకరించేవాడిని. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, హదీస్ సంఖ్య 4005)

ఇది హజ్రత్ అబూబకర్ రజి సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు హఫ్సా రజి అనబడే ఒక కుమార్తే ఉండేది. వారి వివాహం ఖునైస్ బిన్ హుజాఫా రజితో జరిగింది. వారు కూడ ఒక స్వచ్ఛమైన అనుచరులు. కావున బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. బదర్ తరువాత మదీనాకు చేరుకున్న తరుణంలో ఖునైస్ రజి అనారోగ్యమునకు గురై మృతి చెందారు. అలా వారి మరణం తరువాత హజ్రత్ హఫ్సా రజికు మరల వివాహం చేయాలనే చింతన హజ్రత్ ఉమర్ రజిను వెంబడించినది. ఆ సమయంలో హజ్రత్ హఫ్సా రజికు కేవలం 20 నుండి 21 సంవత్సరాలు మాత్రమే. హజ్రత్ ఉమర్ రజి తమ సాధారణ జీవనశైలి వలన స్వయముగా హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను కలిసి హఫ్సా రజి భర్తను కోలిపోయింది. కావున ఒకవేళ మీరు ఇష్టపడినచో హఫ్సాను మీకు ఇచ్చివివాహం జరిపిస్తాను అని విన్నవించుకున్నారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి ఆ విషయాన్ని దాటవేశారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజితో తెలుపగా వారు కూడ మౌనాన్ని వహించారు. ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అందుకు హజ్రత్ ఉమర్ రజి చాలా బాధపడ్డారు. అలా వారు ఆ బాధతోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని వారికి పూర్తి విషయాన్ని వివరించారు. అందుకు హుజూర్ (స) ఓ ఉమర్! నీవు బాధపడకు, ఒకవేళ దేవుడు కోరుకున్నచో హఫ్సా రజికు ఉస్మాన్ రజి మరియు అబూబకర్ రజిల కంటే మంచి భర్త దొరుకుతాడు, ఉస్మాన్ రజి కూడ హఫ్సా రజి కంటే గొప్ప భార్య దొరుకుతుంది అని ధైర్యాన్ని ఇచ్చారు. ఇలా హుజూర్ (స) ఎందుకు సమాధానం ఇచ్చారనగా, హుజూర్ (స) హజ్రత్ హఫ్సారజిను వివాహం చేసుకోవాలని, మరియు తమ కుమార్తే అయినా హజ్రత్ ఉమ్మే కల్సూమ్ రజి ను హజ్రత్ ఉస్మాన్ రజికు ఇచ్చి వివాహం చేయాలని నిశ్చయించుకున్నారు. ఈ విషయం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిలకు తెలుసు. అందుకే వారు ఇరువురు హజ్రత్ ఉమర్ రజివినిపించిన వివాహ సందేశాన్ని దాటవేశారు. అలా కొన్ని రోజుల గడిచిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తే ఉమ్మేకుల్సూమ్ రజి వివాహం హజ్రత్ ఉస్మాన్ రజితో జరిపించారు. ఆ తరువాత హుజూర్ (స) స్వయముగా హజ్రత్ హఫ్సా రజిను వివాహం చేసుకొను సందేశాన్ని హజ్రత్ ఉమర్ రజికు పంపించారు. హజ్రత్ ఉమర్ రజికు ఇంతకు మించి మరేమి కావాలి?. వారు ఎంతో ఆనందంతో ఈ సంబంధాన్ని అంగీకరించారు. హిజ్రి 3వ సంవత్సరం షహబాన్ మాసంలో హజ్రత్ హఫ్సా రజిను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకున్నారు. అలా వారు విశ్వాసుల తల్లులలో ఒకరిగా చేరిపోయారు. ఈ వివాహం జరిగిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజిను కలిసి, నా పట్ల మీకు బహుశా కోపం వచ్చి ఉండవచ్చును. కాని వాస్తవమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిప్రాయము నాకు తెలిసింది. కావున వారి అనుమతి లేకుండా నేను ఆ విషయాన్ని మీకు తెల్పడం సరికాదని భావించాను. అందుకే ఆ సమయంలో నేను ఎలాంటి సమాధానం ఇవ్వలేక పోయాను. ఒకవేళ హుజూర్ (స) ఆలోచనను మార్చుకున్నచో ఎంతో సంతోషంతో నేను మీరు తెచ్చిన సంబంధాన్ని స్వీకరించేవాడిని అని వాస్తవాన్ని తెలిపారు.

హజ్రత్ హఫ్సా రజి వివాహంలో ఉన్న ప్రత్యేక ఏమిటనగా, మొదట వారు హజ్రత్ ఉమర్ రజి కుమార్తే. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజితరువాత అనుచరు లందరిలో గొప్పవారిగా పేరుగాంచిన వారు. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత ప్రియ సన్నిహితులలో ఒకరు. కావున పరస్పర సంబంధాలను బంధుత్వముగా మార్చుకోవడం కోసం మరియు ఖునైస్ బిన్ హుజాఫా రజి అకాల మరణం వలన హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ హప్సా రజిలకు కల్గినటు వంటి బాధను దూరం చేయడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ హఫ్సా రజిను వివాహం చేసుకోవాలని నిశ్చయించు కున్నారు. మరో ప్రత్యేకత ఏమిటనగా మానవ జాతిలో సగభాగమైన కొన్ని ప్రాంతాలలో అధికముగా ఉన్నటు వంటి మహిళ లోకానికి శిక్షణ తరగతులను, విద్యాబుద్ధులను నేర్పించడం కొరకు, ఇస్లాం సందేశాన్ని సులువుగా వ్యాపింప జేయడంలో కీలకప్రాత పోషించడానికి అనుకూలముగా తీర్చిదిద్దుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ వివాహంలు చేసుకోవలసిన అవసరం ఏర్పడినది. (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ రజి ఏం.ఏ పుట 477–478).

హజ్రత్ ఉమర్ రజిను ఆధారం చేసుకొని ఉహద్ యుద్ధంను గూర్చి ఈ విధముగా లిఖించడం జరిగింది. ఉహద్ యుద్ధంలో ఖాలిద్ బిన్ వలీద్ అకస్మాత్తుగా ముసల్మానులపై బలమైన దాడి చేయడంతో ముసల్మానులు ఆ దాడిని ఎదుర్కొలేక చెల్లా చెదురైపోయారు. ఈ ఘటనను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు ఈ విధముగా వ్రాసారు:

ఖురైష్‌ల సైన్యం ముసల్మానులను నలువైపు చుట్టుముట్టింది. తమ వరుస దాడుల వలన ముసల్మానులను వెనుకడుగు వేసేలా చేసింది. అయినా కూడ ముసల్మానులు తమను తాము నిలద్రొక్కుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కాని అంతలోనే ఊహించని ఒక సంఘుఘటన జరిగింది. అదేమనగా ఖురైష్‌ల పతాకం పట్టుకున్న ఒక సైనికుడు అబ్దుల్లాహ్ బిన్ ఖమిఅ ముసల్మానుల పతాకంను పట్టుకున్నటు వంటి హజ్రత్ ముసఅబ్ బన్ ఉమైర్ రజిపై దాడి చేశాడు. తన ఖడ్గముతో వారి కుడిచేతిని నరకివేయగా, వెంటనే వారు ఆ పతాకమును ఎడమ

చేతితో పట్టుకున్నారు. ఆపై అబ్దుల్లాహ్ బిన్ ఖమిఅను ఎదుర్కొవడం కోసం ముందుకు కదులుతుండగానే అతడు రెండవ దాడి ఎడమచేయిపై చేస్తూ ఆ చేతిని కూడ నరికి వేశాడు. అప్పుడు ముస్అబ్ బిన్ ఉమైర్ రజి తమ రెండు తెగిపోయిన చేతులతో ఇస్లామీయ పతాకమును చాతికి హత్తుకొని పట్టుకున్నారు. కాని అప్పటికే ఇబ్నే ఖమిఅ మూడవ దాడి చేయగా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి అక్కడిక్కడే వీరమరణం పొందారు. క్రింద పడబోతున్న పతాకమును మరొక ముస్లిం సైనికుడు ముందుకు వచ్చి పట్టుకున్నాడు. కాని హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి రూపు రేఖలు మరియు శరీరాకృతిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పోలి ఉండడం వలన ఇబ్నే ఖమిఅ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనే హతమార్చి నట్లుగా భావించాడు. లేదా బహుశా అతడు ముసల్మానులను త్రప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతోగాని, లేదా మోసం చేయాలనే ఉద్దేశంతోగాని కావాలనే ఇలా చేసి ఉండ వచ్చును. మొత్తానికి ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వీరమరణం పొంది నేలకూలడంతో ఇబ్నే ఖమిఅ తాను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చినట్లుగా అరుపులు కేకలు వేశాడు. ఆ అరుపులు కేకలు వినగానే ముసల్మానులు స్పృహకోల్పోయి ఏమి చేయాలో తెలియక చెల్లాచెదురైనారు. అనేక మంది అనుచరులు ఏమి చేయాలో తెలియక యుద్ధ మైదానం నుండి వెళ్ళిపోయారు. ఆ సమయంలో ముసల్మానులు మూడు బృందాలుగా విడిపోయారు. కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారనే అరుపులు విని యుద్ధ మైదానం నుండి వెళ్ళిపోయారు. కాని ఇలా వెళ్ళినవారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. కాని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలియున దేమనగా, ఆ నాటి పరిస్థితుల దృష్ట్యా, వారి మనో సంకల్పం దృష్ట్యా, వారి విశ్వాసం, స్వచ్ఛతలను చూసి అల్లాహ్ తాలా వారిని క్షమించివేశాడు. మరి కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారనే అరుపులు విని ఏమి చేయాలో తెలియక , ధైర్యసహసాలు కోల్పోయి ఇక యుద్ధం చేయడం కూడ వ్యర్థమే అని భావించి యుద్ధ మైదానం నుండి వెళ్ళిపోకున్న కూడ యుద్ధం చేయకుండా ప్రక్కన కూర్చొని తలలను మోకాళ్ళ మధ్యలో పెట్టుకొని ఏడుస్తూ కూర్చున్నారు. మరి కొందరు మాత్రం ఎలాంటి అరుపులను కేకలను పట్టించుకోకుండా యుద్ధం చేస్తూనే ఉన్నారు. ఈ మూడవ వర్గంలో కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల ఉంటూ, ఎంతో వీరోచితముగా పోరాడుతున్నారు. మరి కొందరు ఐక్యమత్యంతో గాకుండా ఒంటరి ఒంటరిగానే పోరాడుతూనే ఉన్నారు. మూడవ వర్గములోని ఒంటిరిగా పోరాడేవారికి మరియు రెండవ వర్గానికి చెందిన వారికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితముగా ఉన్నారనే విషయం తెలియగానే పిచ్చివారిలా పరుగులు తీస్తూ భీకరముగా పోరాడుతూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు చేరుకున్నారు.

మొత్తానికి ఆ సమయంలో చాలా భయంకరముగా యుద్ధం కొనసాగు చున్నది. ముసల్మానుల కొరకు ఒక కఠినమైన పరీక్షా మరియు ఆపద సమయం అది. ముందుగా తెల్పినట్లు అనేక మంది అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణించారనే అరుపులు, కేకలు విని తమ ధైర్యాన్ని కోల్పోయారు. ఆయుధాలను వదిలి వేసి యుద్ధమైదానంలోనే ఒక ప్రక్కకు కూర్చున్నారు. వారిలో హజ్రత్ ఉమర్ రజి కూడ ఒకరు. వారు కూడ నిరాశ నిశృహలతో కూర్చున్నారు. వీరందరు అలా యుద్ధ మైదానంలో ప్రక్కకు కూర్చొని ఏడుస్తుండగా ఎత్తు ప్రాంతం నుండి అనస్ బిన్ నజర్ అనే అన్సారి రజి అనుచరుడు వారిని చూసి, వారి వద్దకు వచ్చి మీరిక్కడ ఏమి చేస్తున్నారు? అని అడిగారు. అందుకు అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు. కావున ఇంకా పోరాడి ఏం చేయాలి? అని సమాధానం ఇచ్చారు. అందుకు అనస్ అనుచరుడు " యుద్ధం చేయడానికి ఇదే సరైన సమయం. తద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పొందినట్లుగా మనం కూడ అమరత్వం పొందగలము. హుజూర్ (స) లేకుండా మన జీవితాలు ఏం సాధించగలవు? అని వారితో అన్నారు. అంతలోనే అక్కడికి సఅద్ బిన్ ముఆజ్ రజి కూడ వచ్చారు. అనస్ రజి సఅద్ రజిను చూస్తూ సఅద్ రజి! నాకు ఆ పర్వతాల నుండి స్వర్గపు వాసన వస్తుంది అని తెల్పి భీకరముగా జరుగుచున్న యుద్ధంలోకి వెళ్ళి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ అమరులైనారు. యుద్ధం ముగిసిన తరువాత చూడగా వారి శరీరంపై 80కు పైగా గాయాలున్నాయి. ఆ మృతదేహం ఎవరిది? అని ఎవరు కూడ గుర్తుపట్టలేకపోయారు. చివరికి వారిసోదరి వారి వ్రేళును చూసి గుర్తుపట్టినది.

(సీరత్ ఖాతముస్నబియ్యాన్ (స) పుట 193-495)

యుద్ధం ముగిసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం కొంత మంది అనుచరులతో కలసి పర్వతపు పై భాగానికి చేరుకొను చుండగానే అవిశ్వాసుల సైన్యం మరొకసారి పర్వతాల మధ్యలో ఉన్నటు వంటి లోయపై దాడి చేసింది. ఆ దాడిలో ఖాలిద్ బిన్ వలీద్ కూడ ఉన్నాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో **అల్లాహుమ్మా ఇన్నహు లా యన్బఘి లహుం అన్య్యలూనా** ఓ అల్లాహ్! ఆ అవిశ్వాసులను మా వరకు రానివ్వకుము దుఆ చేశారు. అప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కొంత మంది ముహాజిర్ అనుచరులతో వారిని ఎదురించుటకు వెళ్ళి వారిని పరిగెత్తించి పరిగెత్తించి పారిపోవునట్లు చేశారు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 537, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001) ఈ ఘటనను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు ఈ విధముగా వ్రాసారు: అబూసుఫ్యాన్ కొంత మంది తన మిత్రులతో కలసి ముసల్మానులు తలదాచుకున్న ప్రాంతానికి దగ్గరగా వెళ్ళి ఓ ముసల్మానులారా! మీలో ముహమ్మద్ ఉన్నాడా? అని గట్టిగా అరుస్తూ అడిగాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరు కూడ సమాధానం ఇవ్వకూడదని సూచించగా, ముసల్మానులు మౌనంగానే ఉండిపోయారు. ఆ తరువాత అతడు అబూబకర్ రజి మరియు ఉమర్ రజిలను గూర్చి కూడ అడిగాడు. కాని హుజూర్ (స) ఆదేశాను సారం ఎవరు కూడ ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు అతడు ఎంతో గర్వముగా వీరందరు మృతి చెందారు. ఎందుకనగా ఒకవేళ వీరిలో ఏ ఒక్కరు ప్రాణాలతో ఉన్నకూడ సమాధానం ఇచ్చేవారు అని ప్రగల్భాలు పలికాడు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి సహనంతో ఉండలేకపోయారు. అందకని వారు రజి ఓ అల్లాహ్ శత్రువుడా! నీవు అబద్ధం ఆడుచున్నావు, మేమందరం క్షేమముగానే ఉన్నాము, అల్లాహ్ తాలా తప్పకుండా మా చేతులలో మీకు భంగం కల్గించును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అబూసుఫ్యాన్ ఉమర్ రజి మాటను గుర్తుపట్టి ఓ ఉమర్! ముహమ్మద్ ప్రాణాలతో ఉన్నారా? నీవు నిజం చెప్పుము అని అడిగాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి హాం హాం దేవుని అనుగ్రహం వలన వారు క్షేమముగానే ఉన్నారు. నీ మాటలన్ని వింటున్నారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అబూసుఫ్యాన్ కొంచం గొంతును తగ్గించి అలా అయినచో ఇబ్నే ఖమిఅ అబద్ధమాడినాడు. ఎందుకనగా నేను అతని కంటే నీవే సత్యవంతుడవు అని భావిస్తున్నాను అని అన్నాడు. ఆ తరువాత అబూసుఫ్యాన్ ఎంతో గట్టిగా ఉలుల్ హుబుల్ అనగా ఓ హుబుల్ నీవు గొప్ప వైభవం గలదానివి అని అరిచాడు. అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం మౌనంగానే ఉన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పేరు వచ్చినపుడుకూడ మౌనంగానే ఉన్నారు. కాని దేవుని వైభవం ముందు ఒక విగ్రహాన్ని పొగడడను ఏ మాత్రం తట్టుకోలేక పోయారు. అందుకని వారు (స) మీరు సమాధానం ఎందుకు ఇవ్వడం లేదు? అని అనుచరులను మందలించారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! మేము ఏమని సమాధానం ఇవ్వాలి? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అల్లాహు అలా వ అజల్లు అనగా వైభవవంతుడు, గౌరవ వంతుడు కేవలం అల్లాహ్ ఒక్కడే అని సమాధానం ఇవ్వండి అని ఆదేశించారు. అప్పుడు అబూసుఫ్యాన్ లనా అల్ హుజ్జా వలా ఉజ్జలకుం అనగా మాకు ఉజ్జా ఉన్నది, మీకే ఉజ్జా లేదు అని మరల గట్టిగా అరిచాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహు మౌలానా వలా మౌలా లకుం అనగా ఉజ్జా ఎంతటిది?, మాకు అల్లాహ్ సహాయ సహకారములు ఉన్నాయి. మీకే ఎవరి సహాయ సహకారములు లేవు అని సమాధానం ఇవ్వండి అని నేర్పించారు. ఆ తరువాత అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు. యుద్ధం ఒక మద్దెల వంటింది. ఒక్కసారి ఒకవైపు మ్రోగించబడుతుంది. మరోసారి మరోవైపు మ్రోగించబడుతుంది, ఈ రోజును మీరు బదర్ యుద్ధానికి ప్రతీకారంగా భావించుకొనుము. యుద్ధ మైదానంలో చెవులు, ముక్కులు కోసివేసిన మృతదేహాలను మీరు ఈ రోజు ఏరుకుంటారు. ఇలా చేయమని నేను మా వారిని ఆదేశించలేదు, కాని మా వారు అలా చేయడం కూడ నాకు ఏమాత్రం తప్పు కాదనిపిస్తుంది. ఇక ముందు కూడ వచ్చే సంవత్సరం ఈ రోజులలోనే బదర్ మైదానంలో మీకు మాకు యుద్ధం జరుగుతుందని వాగ్దానం చేస్తున్నాను అని అన్నాడు. అందుకు ఒక అనుచరుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం చాలా మంచిది. యుద్ధంలో చూసుకుందాం అని సమాధానం ఇచ్చారు. మొత్తానికి అబూసుఫ్యాన్ ఇలా ప్రగల్భాలు పలికి తన మిత్రులతో కలిసి అక్కడి నుండి క్రిందికి దిగి వచ్చాడు. ఆ తరువాత ఖురైష్‌ల సైన్యం మక్కావైపు తిరిగి వెళ్ళిపోయినది. (సీరత్ ఖాతమున్నబియ్యాన్, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 498-499)

ఉహద్ యుద్ధం తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నారు. దాంభికులు, యూదులు సంబరాలు చేసుకున్నారు. ముసల్మానులను తిట్టినారు. అంతేగాక ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సామ్రాజ్యంను కోరుకుంటున్నారని, నేటి వరకు ఏ ప్రవక్త చూడని నష్టాన్ని ముహమ్మద్ ప్రవక్త చూశారని, స్వయముగా గాయపడడమే గాకుండా అనుచరులను కూడ గాయాపాలు చేశారని, మీ మృతులు ఒకవేళ మాతో ఉన్నట్లైయితే వారు ఇలా ఎన్నడు కూడ మృతి చెందక పోయిఉండే వారని చులకనగా మాట్లాడారు. హజ్రత్ ఉమర్ రజి ఆయా దాంభికులను హత్యచేయుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతి కోరగా, అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమర్ రజితో అలా మాట్లాడేవారు అల్లాహ్ తప్ప మరోఆరాధ్యదైవం లేదు, నేను అల్లాహ్ ప్రవక్తను అని సాక్ష్యమివ్వడం లేదా?, కలిమాను పటిస్తారు కదా? వారు అని అడుగగా, హజ్రత్ ఉమర్ రజి ఎందుకు పటించరు? కాని దీనికి తోడుగా వారు ద్రోహపూరిత మాటలను కూడ మాట్లాడుచున్నారు కదా?, వారు కేవలం ఖడ్గపు భయంతోనే కలిమాను పఠించారు. కాని ఇప్పుడు వారి అసలు తత్వం బయటపడింది. అల్లాహ్ తాలా వారి రాగద్వేషాలను బయటపెట్టాడు. కావుని వారితో ప్రతీకారం తీర్చుకోవాలి.

వారిని శిక్షించాలి అని విన్నవించుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి వారిని అనగా కలిమాను పఠించువారిని, హతమార్చుటకు నాకు అనుమతిలేదు అని సమాధానం ఇచ్చారు.

(సీరతుల్ హల్బియా, బాబ్ జికర్ ముఘాజియ ఘజ్వా ఉహద్, సంపుటి 2, పుట 348, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2002)

అనగా ఎవరైతే కలిమాను పఠిస్తారో వారిని హతమార్చుటకు అనుమతి లేదు. ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఈ రోజు కొంత మంది మృతులను గూర్చి తెల్పివారి జనాజ చదువించాలి కావున ఇక్కడితోనే ముగిస్తున్నాను.

వారి ప్రస్తావనకంటే ముందు మీరు దుఆలను కొనసాగించాలని నేను మీకు గుర్తుచేస్తున్నాను. పీడిత ఫలస్తీనీయులల కొరకు దుఆలు చేయండని నేను గత వారం కూడ తెలియజేశాను. ప్రస్తుతం యుద్ధం ముగిసిన కూడ మనం చరిత్రను చూసినచో కొంత కాలం తరువాత ఎక్కడి నుండో ఒక చోటు నుండి, ఏదో ఒక విధముగా, ఏదో ఒక కారణంను చూపిస్తూ, శత్రువులు ఆయా పీడిత ఫలస్తీనీయులపై మరల దౌర్జన్యం చేయుటకు ప్రయత్నిస్తుంటారని అర్ధమవుతుంది. ఇందుకు ఏదో ఒక కారణంను చూపుతారు. అల్లాహ్ తాలా కరుణించుగాకా!, ఫలస్తీనీయులకు నిజమైన స్వతంత్రము లభించుగాకా!, బుద్ధి, జ్ఞానం, ముందుచూపు, తమ వాదనలను బలంగా వినిపించే, తమ హక్కులను సాధించుకొని వినియోగించుకునే నాయకులను ఫలస్తీనీయులకు అందించాలని కూడ అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. అదే విధముగా పీడిత అహ్మదీయుల కొరకు కూడ దుఆలు చేయండి. ప్రత్యేకించి పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులను ...................... నుండి కాపాడుగాకా!. (ఆమీన్).

జనాజాలలో మొదటి జనాజా ఖురైషీ ముహమ్మద్ ఫజ్లుల్లాహ్ నాయిబ్ నాజిర్ ఇషాఅత్ ఖాదియాన్ గారిది. వీరు ఏప్రిల్ 27వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తల్లి దాద, తండ్రి నానా హజ్రత్ మున్ని మెహెర్ దీన్ గారు రజియల్లాహు తఆలా అన్‌హు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులుగా వుండిరి. వీరి ద్వారా వీరి వంశములో అహ్మదియ్యత్ వచ్చినది. వీరి పేరు మినారతుల్ మసీహ్ చందాదారులలో కూడ వ్రాసి వుంది.

జామిఅహ్‌లో చదువు పూర్తి అయినత తర్వాత ఖురైషి గారు 23 సం॥లు 5 నెలల వరకు ఉపాధ్యాయులుగా పని చేశారు. పవిత్ర ఖుర్‌ఆన్, ఉర్దు, అరబ్బీ వ్యాకరణ, సాహిత్యముతో పాటు వివిధ అంశములు బోధించారు. వీరి సేవల మొత్తం కాలము 37 సం॥ అవుతుంది. అల్లాహ్ తఆలా కృపానుసారము మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి గురించి మఖ్దూమ్ గారు నాజిర్ ఇషాఅత్ ఇట్లు వ్రాసిరి. జామిఅహ్‌లో వీరు వున్నంతవరకు చాలా ఉదారులైన ఉపాధ్యాయులుగా వుండిరి. విద్యార్థులతో ఆప్యాయత, స్నేహపూర్వక వ్యవహారముండెను. ఎల్లప్పుడు మిత్రుల వలె నిజాయితితో, త్యాగస్ఫూర్తితో పని చేసిరి. నాయిబ్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్‌గా కూడ సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. ఒక సుదీర్ఘ కాలము అనగా 34 సం॥ల వరకు బదర్ ఉప సంపాదకులుగా సేవలందించు అనుగ్రహము లభించినది. మిష్కాత్‌కు కూడ సంపాదకులుగా వుండిరి. అహ్మదియ్య భారత చరిత్ర కమిటీలో కూడ సభ్యులుగా వుండిరి. ప్రచురితమైన రూహాని ఖజాయిన్ కంప్యూటరైజ్‌డ్ ముద్రణలో కూడ వీరు కొన్ని ప్రూఫ్ రీడింగ్ తప్పులు తీశారు. వారు చెప్పినందున అవి సరిచేయబడినవి. ప్రతి విషయమును చాలా సూక్ష్మ దృష్టితో చూసేవారు. ప్రూఫ్ రీడింగ్ చేసేవారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని పుస్తకములు విడి విడిగా ముద్రించబడినవి. వాటిని పూర్తిగా ప్రూఫ్ రీడింగ్ చేశారు. ప్రత్యేకంగా బరాహీనె అహ్మదియ్యాహ్, ఆరియా ధరమ్, సత్ బచన్ మొదలగునవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఆయా పుస్తకములలో ఇవ్వబడిన సూచనల అసలు గ్రంథములు, గ్రంథులు, వేదాలను క్షుణ్ణంగా పరిశీలించి ఒక్కొక్క అక్షరమును, అనువాదమును గ్రహించిన తర్వాత వాటి మధ్య కనిపించే వ్యత్యాసమును సూచించేవారు. ప్రతి విషయములో తమ పరిశోధనను అత్యంత అగ్రస్థానానికి చేర్చుట వారి ప్రత్యేకతగా వుండెను. ఆరియా ధరమ్, సత్ బచన్ సూచనలను వెతుకుట, పరిశీలించుట, చెకింగ్ చేయుటలో వారు చాలా కష్టపడ్డారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ రెండు పుస్తకములను నిదర్శనముగా ప్రవేశపెట్టబడెను. ఈ రెండు మతముల విషయములో ఈ రెండు పుస్తకములు చాలా ప్రాముఖ్యత గలవి. కావున వీటిని చాలా శ్రద్ధగా పరిశీలించి, సూచనలను సరిదిద్దవలసిన అవసరముందని అనేవారు. మన తరపున మన్జూర్ ఫాంట్‌లో ముద్రించబడిన పవిత్ర ఖుర్‌ఆన్, సాఫ్ట్ వేర్‌లో వీరు చాలా సేవలందించారు. ఇది ముంబై కంపెనీ ద్వారా తయారు చేయబడెను. ఇందులో వారు చాలా పని చేశారు. రాత్రింబవళ్లు వారు దీనిని చక్కదిద్దారు. దీనిని మెరుగుపరచుటకు పని చేశారు. ఇదే విధంగా మన్జూర్ ఫాంట్‌లో సాదా పవిత్ర ఖుర్‌ఆన్ ప్రచురితమైనది. ప్రస్తుతం హజ్రత్ మౌల్వీ షేర్ అలీ గారి ఆంగ్ల అనువాదమైన పవిత్ర ఖుర్‌ఆన్‌ను సిద్ధము చేయుటలో నిమగ్నమై యుండిరి. అది కూడ సుమారు మొత్తం సిద్ధమైనది. త్వరలోనే ముద్రించబడును. ఇన్‌షాఅల్లాహ్. ఇందులో వీరు చాలా పని చేశారు. హజ్రత్ మీర్ ఇస్‌హాఖ్ గారి అనువాదములోని కొన్ని భాగములు వీరు తయారు చేసి యుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ముద్రణలో కూడ వీరు చాలా కష్టపడి పని చేశారు. ప్రత్యేకంగా మన్జూర్ ఫాంట్ ముద్రణలో. వీరి నాజిర్ ఇషాఅత్ గారిట్లు వ్రాసిరి. నాకు ఉపాధ్యాయులుగా కూడ వుండిరి. అత్తగారి వరుసలో నాకు మామయ్య సైతం అయ్యేవారు. అయినను నాయిబ్ పదవిలో వుంటూ ఎల్లప్పుడు విధేయత భావము, చాలా నిరాడంబరతతో మాట్లాడేవారు. నేను నీ ఉపాధ్యాయుణ్ణి లేదా నీ బంధవును, నీకంటే పెద్ద అని ఎన్నడు అనలేదు. వారి విద్యార్థులు ఇట్లు వ్రాశారు. జామిఅహ్‌లో విద్యార్థిగా వున్నప్పుడు వారెన్నడు సెలవు తీసుకోలేదు. జామిఅహ్‌లో ఉపాధ్యాయులుగా వున్నప్పుడు కూడ ఎన్నడు సెలవు తీసుకోలేదు. అల్లాహ్ తఆలా మృతుని పట్ల క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

రెండవ ప్రస్తావన సయ్యద్ బషీరుద్దీన్ అహ్మద్ ముబల్లిఘ్ సిల్సిలహ్ గారిది. వీరు కూడ ఖాదియాన్ నివాసులే. 83 సం॥ల వయసులో సహజ మరణంను పొందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అనుచరులైన సయ్యద్ సయ్యదుద్దీన్ రజియల్లాహు తఆలా అన్‌హు మనుమలు. (కుమారుని కుమారులు) చాలా ప్రార్థన చేసేవారు, తహజ్జుద్ సలుపేవారు, దుఆలు చేసేవారు, సాదా స్వభావికులు. మృతులు వసియ్యత్ చేసిరి. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులున్నారు. ముగ్గురు కుమారులు సైతం సంస్థ కార్యాలయములలో పని చేస్తున్నారు.

మరో ప్రస్తావన బషారత్ అహ్మద్ హైదర్ జీవిత సమర్పితులు గారిది. వీరు ఫైజ్ అహ్మద్ షానహ్ గారి కుమారులు. 71 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. పిచ్చి కుక్క కాటుకు గురైన విషయములో హజ్రత్ మసీహ్ మౌవూద్ ద్వారా వెలువడిన మహిమకు సంకేతమైన హజ్రత్ అబ్దుల్ కరీం గారి మనుమలు (పోతా) వీరు. వీరు జీవితము సమర్పించి ఖాదియాన్ వచ్చేసిరి. మదర్స అహ్మదియ్యాహ్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత వివిధ కార్యాలయములలో పని చేశారు. అనంతరం వివాహ సంబంధముల ఇంచార్జిగా నియమితులై, అక్కడ సేవలందించారు. వీరు 46 సం॥లు సంస్థకు సేవలందించారు. ఆదాయ వనరులు చాలా తక్కువ వున్నను చాలా పరిశుభ్రమైన, సాదా జీవితము గడిపారు. తక్కువలోనే సరిదిద్దుకునేవారు. మంచి గుణవంతులు, సానుభూతిపరులైన వ్యక్తి. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరికి ముగ్గురు కుమార్తెలుండిరి. వారికి వీరు ఉన్నత విద్యలు చదివించిరి. అనంతరం జీవిత సమర్పితులతో వారి వివాహములు జరిపించిరి.

మరో ప్రస్తావన గౌ॥ డాక్టర్ ముహమ్మద్ అలీ ఖాన్ అమీర్ అహ్మదియ్యా జమాఅత్ జిల్లా పెషావర్ గారిది. వీరు 67 సం॥ వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు స్వయంగా బైఅత్ చేశారు. వీరు ఎఫ్.ఎస్.సి.లో విద్యార్థిగా వున్నప్పుడు వీరు తమ పెద్దనాన్న దుకాణములో కూర్చొని వుండిరి. అప్పుడు అక్కడికి ఒక మర్యాద గల వ్యక్తి వచ్చెను. అప్పుడు వారి పెద్ద నాన్న వారితో ఇట్లనిరి. వీరెవరో నీకు తెలుసా! వీరు ఖాదియానీలు. ఖాదియానీలు చాలా మంచి ధర్మమూర్తులు. ఇలా నాకు జమాఅత్‌తో మొదటిసారి పరిచయమయ్యెను. అనంతరం మెడికల్ కళాశాలలో వీరి తోటి విద్యార్థి కూడ అహ్మదీ యుండెను. హజ్రత్ ఈసా అలైహిస్సలాం గురించి మీ అభిప్రాయము ఏమిటి! మీరు వారిని సజీవముగా వున్నారని నమ్ముతారా లేదా చనిపోయారని నమ్ముతారా అని ప్రశ్నించగా డాక్టర్ ముహమ్మద్ అలీ గారు నేను వారిని మరణించినట్లుగానే నమ్ముతానని సమాధానమిచ్చిరి. కావున వీరికి జమాఅత్ సందేశము అందించాలని ఆ అహ్మది విద్యార్థికి ఆలోచన కలిగెను. అనంతరం వారిని మిషన్ హౌస్ తీసుకెళ్లిరి. అక్కడ వీరికి జమాఅత్ పరిచయం చేయబడెను. అక్కడ బషారత్ బషీర్ సింధీ గారు మురబ్బీగా వుండిరి. వారిని ప్యాంటు, షర్టులో చూసి వీరు మౌల్వీ అయినను చాలా మాడ్రన్ మౌల్వీ అని చాలా ప్రభావితులైరి. బషారత్ బషీర్ గారు వారికి దావతుల్ అమీర్ అను పుస్తకము చదువుటకు ఇచ్చారు. దానిని నేను చదవి ముగించగానే అహ్మదియ్యత్ నిజమైనదని నాకు నమ్మకము కలిగెను. 1973 సం॥లో వారు బైఅత్ చేసిరి. 1974 సం॥లో వారి బైఅత్‌ను హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఆమోదించిరి. 1974 సం॥లో వారు అహ్మదీ కాగానే అల్లర్లు కూడ ప్రారంభమైనవి. వారి కాలెజ్ విద్యార్థులు సమూహముగా ఏర్పడి వారిని పట్టుకొని అహ్మదియ్యత్‌ను తిరస్కరించాలని లేనిచో మేము నిన్ను షహీద్ చేస్తామని, హత్య చేస్తామని అనిరి. అహ్మదీ అయినట్లు వారికి తెలిసిపోయెను. కాలెజ్ నిర్వాహకులు ఏమి చేయలేకపోయారు. అప్పటి కాలెజ్, యూనివర్సిటి సంచాలకులు (చాన్సలర్) అలీ ఖాన్ బాచా ఖాన్ కుమారుడు అక్కడికి వచ్చి వారిని ప్రజల నుండి విడిపించుకొని తమ వెంట తమ వాహనములో నగరము నుండి బయటికి తీసుకొచ్చి అక్కడ వదిలిపెట్టిరి. అక్కడి నుండి నేను వట్టి కాళ్లతో నడుచుకొంటూ నా స్వగ్రామానికి చేరుకున్నాను. తండ్రి ఇట్లనిరి. నువ్వు తమను తాము కూడ బాధలో పడేస్తున్నావు, మమ్ములను కూడ అపనిందకు గురిచేస్తున్నావు. అహ్మదియ్యత్‌ను ఎందుకు విడిచిపెట్టకూడదు. అహ్మదియ్యత్‌ను వీడలేనని నేను సమాధానమిచ్చాను. ఇలా నా తండ్రితో నా సంభాషణ కొనసాగినది. పరిస్థితుల ప్రతికూలత వలన విద్యను కొనసాగించలేక పోయాను. పరిస్థితులు చాలా హీనంగా వున్నను అహ్మదియ్యత్‌పై స్థిరంగా నిలబడ్డాను. అహ్మదియ్యత్‌ను విడిచిపెట్టి ఇక ఈ సమస్యను ముగించుమని ఒక రోజు వారి తండ్రి అనిరి. బదులుగా వారు తమ తండ్రికి ఇట్లు సమాధానమిచ్చిరి. దీనిని ముగించుటకు ఒకే ఒక పరిష్కారము

గలదు. మీరు నా కొరకు భోజనము పంపించేటప్పుడు అందులో విషం కల్పండి. నేను మరణించెదను, తద్వారా మీ సమస్య పరిష్కారమగును. ఎందుకనగా నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను, వారి జమాఅత్‌ను వీడలేను. ఆ తర్వాత వారి తండ్రి ఎన్నడు అహ్మదియ్యత్‌ను విడిచి పెట్టమని అనలేదు. తండ్రి మృతి చెందగా వారు అక్కడికి చేరుకొనిరి. కాని జనాజ నమాజ్ (అంతక్రియ ప్రార్థన) చదవలేదు. తెగల ఆచారమునకు విరుద్ధమైనందున తండ్రి జనాజాను చదవని కుమారుడు ఎటువంటి కుమారుడని ప్రజలు చాలా ద్వేషమును వ్యక్తపరచిరి. నాకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎక్కువ ప్రధానమని, వారి తర్వాతనే మిగతా విషయములని చెప్పిరి. వారి తల్లి సైతం వారితో చాలా ద్వేషంగా వ్యవహరించిరి. నువ్వు నా కుమారుడవు కాదని వారిని ఆస్తిపాస్తులు మొ॥ అన్ని విషయముల నుండి బహిష్కరించెను. అనంతరం వారు తమ గ్రామానికి వెళ్లలేదు. తల్లికి సహాయము అందించేవారు. తమ పెద్దనాన్న ఇంటికి పోయేవారు. తల్లికి ఆర్థిక సహాయంతో పాటు సాధ్యమైన ప్రతి సహాయము చేసిరి. వారు తమ చిన్న సోదరుణ్ణి కూడ అహ్మదియ్యత్‌లో చేర్పించిరి. వారి తల్లి మృతి చెందినప్పుడు సైతం వారు జనాజ నమాజ్ చదవలేదు. అప్పుడు మరల ప్రజలు విమర్శించిరి. కాని జమాఅత్ స్వాభిమానము వలన వారిట్లు సమాధానమిచ్చేవారు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను దూషిస్తారు అందుకే మేము జనాజ చదవలేము. వారు అంతులేని పౌరుషం చూపారు. 27 సం॥లు వారు ఆర్మీలో సేవలందించారు. లెఫ్టినెంట్ కర్నల్ పదవిలో వుండగా పదవి విరమణ పొందారు. వారు డాక్టర్‌గా వుండిరి. పదవి విరమణ సందర్భంగా వారికి దేశ అధ్యక్షుని తరపున మిలటరి ప్రత్యేక పతకం కూడ లభించినది. అనంతరం వీరు నసీర్ టీచింగ్ ఆసుపత్రి పెషావర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తుండిరి. సైకాలజీ విభాగానికి హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్‌గా కూడ వుండిరి. 32 సం॥ల వయసులో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె వారిని సర్‌హద్, జిల్లా పెషావర్, పెషావర్‌కు అమీర్ జమాఅత్‌గా నియమించిరి. 1985 సం॥లో వారిని వఖ్ఫె జదీద్ బోర్డ్ ఆఫ్ డెరెక్టర్‌లో నియమించిరి. తుది శ్వాస వరకు ఇదే పదవిలో వుండిరి. అనగా వఖ్ఫె జదీద్ బోర్డ్ ఆఫ్ డెరెక్టర్స్‌లో సభ్యులుగా వుండిరి. ఇదే విధంగా ఫజ్లె ఉమర్ ఫౌండేషన్, తాహిర్ ఫౌండేషన్, స్టాండింగ్ శూరాలో కూడ సభ్యులుగా వుండిరి. నేను ప్రస్తావించిన వారి చిన్న సోదరుడు కర్నల్ అయ్యూబ్ గారు కూడ అహ్మదియ్యత్ స్వీకరించిరి. సర్‌హద్ రాష్ట్ర అమీర్ అయిన షంసుద్దీన్ గారి కుమార్తెతో వారి వివాహమైనది. వారి జ్ఞాపకార్థం భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. కుమారుడు వఖ్ఫె నౌలో వున్నాడు. ప్రస్తుతం హ్యూమేనిటి ఫస్ట్ ఆధ్వర్యములో తన్జానియాలో సేవలందిస్తున్నాడు. వారిట్లు వ్రాసిరి. డాక్టర్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు సత్యము, నిజాయితి, నిస్వార్థము, ఖచ్చితత్వానికి తమ ప్రత్యేక, వ్యక్తిగత స్థానము కలిగివుండిరి. ఎప్పుడైనా ధనము, ప్రాపంచిక నగదు లేదా మరే ఇతర విషయమును ప్రస్తావించేవారు కాదు. ఈ విషయమును వారి ప్రతి సంతానము వ్రాసెను. ఎల్లప్పుడు శాంతి, సంతోషకరమైన జీవితము గడిపినారు. అన్ని రకాల పరిస్థితులలో, చాలా కఠినమైన సందర్భములలో ఎంతో ప్రేమ, ఆప్యాయతతో అల్లాహ్ తఆలా సహాయము, సహకారముతో పెషావర్ జమాఅత్‌కు నాయకత్వము వహించిరి. పెషావర్ ప్రజలు వారి మృతి పట్ల చాలా దుఃఖములో వున్నారు. ఖిలాఫత్ పట్ల అమితమైన సంబంధముండెను. అపూర్వమైన విధేయత కలిగి వుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ప్రేమపూర్వక సంబంధము, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అభిమాన సంబంధము, అల్లాహ్ తఆలా ఏకత్వము కొరకు అన్ని రకాల త్యాగమునకు సిద్ధముగా వుండేవారు. అనేక విశిష్టతలు కలిగి వుండిరి.

మరో ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ రఫీ ఖాన్ షహ్‌జాద రబ్వా గారిది. మార్చి 30న మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వయసు 82 సం॥లుండెను. మృతులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ గులాం రసూల్ అఫ్ఘాన్ మరియు ఆయిషా పఠానీ గారి మనుమలు. (నవాసా). ధర్మమూర్తులుగా ప్రసిద్ధి చెందిన హజ్రత్ అబ్దుస్సత్తార్ ఖాన్ గారి మనుమలు (నవాసా). ప్రార్థన చేయువారు, యవ్వనము నుండే తహజ్జుద్ సలుపేవారు. ధర్మము పట్ల పౌరుషం కలిగి వుండిరి. చాలా ఉత్సాహికులు, చాలా పవిత్ర వ్యక్తిత్వము కలిగి వుండిరి. ఇప్పుడు చివరి అనారోగ్యములో శ్వాస ఇబ్బంది వున్నను పవిత్ర ఖుర్‌ఆన్ గట్టిగా చదివేవారు. వీరు అబూజహ్‌బీలో అనగా వాయు సైన్యము (ఎయిర్ ఫోర్స్)లో వీరు చేరిన తర్వాత అబూజహ్‌బీ వెళ్లి పోయిరి. అక్కడ ఎయిర్ ఫోర్స్ అసెంబ్లీలో ఖాదియానీలు హత్యకు అర్హులని ఒక మౌల్వీ అనెను. అప్పుడు వారక్కడ నిలబడి నేను అహ్మదీని నన్ను హత్య చేయండని చాలా ధైర్యముతో అనిరి. కావున వారక్కడ రాజీనామా సమర్పించి తిరిగి పాకిస్తాన్ వచ్చేసిరి. వారిక్కడికి వచ్చిన తర్వాత తమ మెడికల్ స్టోర్ ప్రారంభించిరి. అప్పుడు దారుర్రహ్మత్ తూర్పు ప్రాంతానికి సదర్‌గా కూడ వుండిరి. పష్తు భాషలోని ఎమ్.టి.ఏ. కార్యక్రమాలలో సుమారు 50 కిస్తులలో వీరు పాల్గొన్నారు. ఆ ప్రాంతములో ప్రతి ఒక్కరితో వారు ఎంతో ఆప్యాయత, తండ్రి వలె వ్యవహరించేవారు. ప్రజలకు గుప్తముగా ఆర్థిక సహాయము అందించేవారు. వసియ్యత్ చేసి వుండిరి. భార్యతో పాటు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు వీరి జ్ఞాపకార్థం వున్నారు.

మరో ప్రస్తావన అయాజ్ యూనుస్ ఆస్ట్రేలియా గారిది. వీరు మార్చి 24వ తేదీన ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్ రాష్ట్రములో వరద నీటిలో మునిగినందున మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. చాలా మంచి సేవకులు. మీకు ఏదైనా పని వున్నచో నాకు ఆదేశమివ్వండి నేను హాజరవుతానని అనిరి. ఎల్లప్పుడు అనుక్షణం సేవకు సిద్ధముగా వుండేవారు. ఏదైనా సహాయము అవసరమున్నచో ఎప్పుడైనా రావచ్చును నా ఇంటి తలుపులు తెరిచే వున్నాయని ప్రతి ఒక్కరికి చెప్పి వుండిరి. ప్రతి ఒక్కరికి ఉత్సాహముతో సహాయము చేసేవారు. వారు యువకులే, ఇంకా వివాహము కాలేదు. వారి మృతి వలన వారి తల్లిదండ్రులు పాకిస్తాన్ నుండి వచ్చుటకు ప్రభుత్వము వీజా జారీ చేసెను. ప్రభుత్వ అధికారుల సమక్షములో వారు సమాధి చేయబడిరి.

మరో ప్రస్తావన మియాఁ తాహిర్ అహ్మద్ గారిది. వీరి తండ్రి వకాలత్ మాల్ సాలిస్ రబ్వాలో సేవకులుగా వున్న మియాఁ ఖుర్బాన్ హుసేన్ గారు. మన ఇస్లామాబాద్ ప్రాజెక్ట్‌లో ఇంజనీర్‌గా వున్న ఇద్రీస్ అహ్మద్ గారి తండ్రి. 67 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. స్థానిక జమాఅత్‌లో శిక్షణ కార్యదర్శిగా వుండిరి. నాయిబ్ సదర్, జయీమ్ అన్సారుల్లాహ్‌గా కూడ సేవలందించిరి. తహజ్జుద్ సలుపేవారు, నవాఫిల్ చదివేవారు, పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము క్రమం తప్పకుండా చేసేవారు. వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులున్నారు.

మరో ప్రస్తావన రఫీఖ్ ఆఫ్తాబ్ యు.కె.గారిది. వీరు ఫారూఖ్ ఆఫ్తాబ్ గారి తండ్రి. గత నెల ఏప్రిల్‌లోనే వీరు 63 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. ఫారూఖ్ గారిట్లు వ్రాసిరి. నా తండ్రి అనేక విశిష్టతలు కలిగి వుండిరి. ఎంతో నిరాడంబరులు, నిర్మల మనస్కులు, ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి వుండేవారు, అందరిని గౌరవించేవారు. హాస్య స్వభావికులు, ప్రజలను గౌరవించేవారు. అతిథి మర్యాదలు చేసేవారు. చాలా మంది మాకు ఫోన్ చేసి ఈ విశిష్టతల గురించి సాక్ష్యమిచ్చిరి. ఎంతో వినమ్రులు, త్యాగమూర్తులు. పిల్లలను కూడ ఖిలాఫత్‌కు దగ్గర చేయుటకు ఎల్లప్పుడు సూచించేవారు. దీని ఫలితముగానే పిల్లలు జమాఅత్‌నకు సేవలందిస్తున్నారు.

మరో ప్రస్తావన గౌ॥ జరీనా అఖ్తర్ గారిది. వీరు మిర్జా నసీర్ అహ్మద్ గారు చిట్టి మసీహ్ జామిఅహ్ అహ్మదియ్యహ్ యు.కె.గారి భార్య. గత నెలలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు కూడ అనుచరుల సంతానమే. చాలా సహనము, కృతజ్ఞత భావము కలిగి వుండిరి. తమ తల్లిదండ్రుల, అత్త, మామలందరి సేవల హక్కును చెల్లించారు. జీవితము సమర్పించిన భర్తతో విశ్వసనీయతతో, తక్కువలోనే జీవితము గడిపిరి. వీరు ఘానాలో కూడ వుండిరి. చాలా క్లిష్ట పరిస్థితులలో సైతం, ఆర్థిక ఇబ్బందులలో కూడ చాలా ఓర్పు, కృతజ్ఞతతో పిల్లలతో కలిసి జీవితము గడిపిరి. ఎన్నడు నోటితో ఫిర్యాదు చేయలేదు. మృతురాలు వసియ్యత్ చేసి వుండిరి. వీరి కుమారులు మిర్జా తౌఖీర్ అహ్మద్ జీవిత సమర్పితులు. ఎమ్.టి.ఏ.లో సేవలందిస్తున్నారు.

మరో ప్రస్తావన హాఫిజ్ ముహమ్మద్ ఇక్రామ్ గారిది. ఇదే నెలలో తాహిర్ హార్ట్‌లో 80 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వంశములో అహ్మదియ్యత్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ద్వారా వచ్చినది. అనంతరం వీరి దాద హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ఉత్తరము ద్వారా బైఅత్ చేసిరి. నేరుగా హస్తముపై బైఅత్ చేయలేదు. వ్రాతపూర్వకంగా బైఅత్ చేసిరి. వీరి ఒక మనుమడు (నవాసా) అబ్దుల్ ఖబీర్ రిజ్వాన్ ఇక్కడ పి.ఎస్.యు.కె. కార్యాలయములో సేవలందిస్తున్నారు. వీరు కూడ తమను తాము జమాఅత్ సేవ కొరకు సమర్పించుకొనిరి. ధృవీకరణ కొరకు వారు ముహమ్మద్ అహ్మద్ మజ్‌హర్ గారు మాజీ అమీర్ జిల్లా ఫైసలాబాద్ గారి వద్దకు వెళ్లగా మీరు జమాఅత్ సేవలు చేయదలచినచో మీరిక్కడ ధార్మిక సేవలందించండని అనిరి. కావున వారు అక్కడ ఫైసలాబాద్ జమాఅత్ సేవకునిగా జీవితము మొత్తం గడిపిరి. ఎల్లప్పుడు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చిరి. ఆ స్ఫూర్తిని అర్థము చేసుకొనిరి. వసియ్యత్ చేసిరి. తమ జీవితములోనే ఆస్తిలో భాగమును కూడ చెల్లించిరి. తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా చాలా శ్రద్ధతో సలుపేవారు. ఫైసలాబాద్‌లో వారు చాలా మంది పిల్లలకు పవిత్ర ఖుర్‌ఆన్ చదివించు, హిఫ్జ్ చేయించు అనుగ్రహము పొందారు. తమ చిన్న కుమారునికి కూడ పవిత్ర ఖుర్‌ఆన్ హిఫ్జ్ చేయించిరి.

మరో ప్రస్తావన గౌ॥ చౌధ్రి నూర్ అహ్మద్ నాసిర్ గారిది. వీరు కొద్ది రోజుల క్రితం 82 సం॥ల వయసులో మృతి చెందారు. వీరు చౌధ్రి ముహమ్మద్ అబ్దుల్లాహ్ దర్వేష్ ఖాదియాన్ గారి ప్రథమ పుత్రులు. వీరి ఇద్దరి కుమారులు అల్లాహ్ తఆలా కృపానుసాము జీవిత సమర్పితులు. ఒకరు మన లైబేరియాలోని పాఠశాల ప్రిన్సిపాల్‌గా వున్నారు. మన్సూర్ అహ్మద్ నాసిర్ గారు ప్రిన్సిపాల్‌గా వున్నారు. రెండవ కుమారులు మస్రూర్ అహ్మద్ ముజఫ్ఫర్‌గారు ముబల్లిఘ్ సిల్సిలహ్‌గా సేవలదించు అనుగ్రహము పొందుతున్నారు. వీరిద్దరు జమాఅత్ సేవల కొరకు సుదూర ప్రాంతములో వున్నందున తమ తండ్రి జనాజాలో పాల్గొనలేక పోయారు. మృతులు వసియ్యత్ చేసి వుండిరి.

మరో ప్రస్తావన గౌ॥ మహ్మూద్ అహ్మద్ మిన్హాస్ వల్ద్ హకీమ్ ఉబైదుల్లాహ్ మిన్హాస్ గారిది. వీరు 75 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి ఒక కుమారులు రాషిద్ మహ్మూద్ మిన్హాస్ గారు ముబల్లిఘ్‌గా వున్నారు. వారిట్లు తెలిపిరి. మృతులు చాలా సాదా గుణములు కలిగి వున్న వ్యక్తులు. అనేక విశిష్టతలు కలిగి వుండిరి. క్రమం తప్పకుండా తహజ్జుద్ సలుపేవారు. ఖిలాఫత్ అభిమానులు. పేదలు, బీదలకు సహాయము చేయుటకు ఎల్లప్పుడు సిద్ధంగా వుండేవారు. వీరి ఈ కుమారుడు కూడ జమాఅత్ సేవల కొరకు సుదూర ప్రాంతములో వున్నందున జానాజలో పాల్గొనలేక పోయారు. ఇదే విధంగా రెండవ కుమారుడు కూడ మలేషియాలో వున్నందున పాల్గొనలేక పోయారు.

అల్లాహ్ తఆలా వీరందరికి అనగా ఈ మృతుల సంతానమునకు, సంబంధీకులకు సహనము, ధైర్యము ప్రసాదించుగాక! వీరందరి స్థాయి అంతస్థులను పెంచుగాక; క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! జుమా నమాజ్ తర్వాత వీరి జానాజ చదివింతును. ఇన్‌షాఅల్లాహ్.

---ఖుత్బా సానియా----

---

**(1వ పేజి తరువాత చదువుము)**

హదీస్‌లో ఒక కథనము ఇలా గలదు. ఒక యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బాలుడు తప్పిపోయినా ఒక తల్లిని చూశారు. ఆ మహిళ ఏ బాలుడిని చూసిన ఎత్తుకొని ముద్దాడి తన చాతికి హత్తుకునేది. ఆ బాలుడు తన బాలుడు కాదని వదలి మరొక బాలుడిని ఎత్తుకునేది. చివరికి ఆ మహిళకు తన బాలుడు లభించాడు. అతడిని ఎత్తుకొని తృప్తిగా ఒక ప్రక్కకు కూర్చున్నది. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. ఆ మహిళకు తన తప్పిపోయిన కుమారుడు దొరికినప్పుడు కల్గిన ఆనందం కన్న ఎన్నో రెట్లు అధికమైన ఆనందం పాపాలలో చిక్కుకున్న తన దాసుడు ప్రాయశ్చిత్తంతో అల్లాహ్ వైపు మరలినప్పుడు కల్గుతుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సంఘటన ద్వారా ఒక గుణపాఠంను మనకు నేర్పించారు. కాని ఇక్కడ నేను ఈ కథనాన్ని ప్రస్తావించడానికి గల కారణమేమనగా, ఆ మహిళ తన లక్ష్యయాన్ని చేరుకోనప్పుడు ఆమేలో కల్గిన ఆవేధన, చేరుకున్నప్పుడు కల్గిన సంతృప్తి స్థితిని తెలియపర్చడం. ప్రతి మానవుని పరిస్థితి ఈ విధముగానే ఉంటుంది. తన లక్షయాన్ని చేరుకున్న తరువాతయే అతనిలోని ఆత్రుత, ఆవేధన సద్దుమణిగి పోతాయి. చివరికి సంతృప్తి మిగులుతుంది. ఇక అసలు విషయానికి వచ్చినచో మానవుని జన్మయొుక్క ముఖ్యోద్దేశం దేవున్ని స్మరించుకోవడం, అతనిని గుర్తుచేసుకోవడం. కాని దేవుడు లభించగానే ఎలాంటి ఇంతన, ఆవేధన ఉండదు, కేవలం మనశ్శాంతి, సంతృప్తి మాత్రమే లభిస్తుంటాయి. కాని ఎవరైతే ప్రాపంచిక అన్వేషణలో ఉంటారో వారు ఎంత స్థాయికి ఎదిగినా కూడ వారిలో అంతే ఆవేధన, చింతన పెరుగుతుంది. కాని వారు దేవుని వైపు మరలినప్పుడు, అతడు దేవుని వైపు ఎంత శ్రద్ధను కనబర్చుతే అంతే స్థాయిలో మనశ్శాంతిని పొందుతాడు. దీని ద్వారా తెలియునదేమనగా తన అన్వేషణనే అల్లాహ్ తాలా మన జీవిత పరమార్ధంగా నిర్ణయించాడు.

నా దృష్టిలో విగ్రహాలు తయారు చేయువారు వాస్తవానికి దేవుని ఆ ఉనికిని మరియు అతని ఆంతర్యమును అర్థము చేసుకొనలేదు, దేనినైతే అతను స్వయంగా అంతర్యామిగా ఉంచదల్చుకున్నడో, దేవుడు అంతర్యామిగా ఉండడం వలనే అతనిని పొందే మార్గములు, సాధనాలన్నియు మానవుల కొరకు బహిర్గతమవుతాయి. ఎన్నో విద్యలు, ఎంతో పరిజ్ఞానమును మానవుడు సాధించినను, అవి వాస్తవమైనను, అందుబాటులో యున్నప్పటికి అవి ఒక సమయంలో అంతర్గతముగానే యుండేవి. మానవుని ప్రయత్నము, పట్టుదల, మరియు కృషి వలన వాటిని సాధించుకొన్నారు, చివరికి లక్ష్యాన్ని చేరుకొన్నారు. ఏ విధముగానైతే స్వచ్ఛమైన ప్రేమికులు ఉన్నారొ, అనగా ప్రేమించే వారు లేదా ప్రేమించబడే వారు సన్నిధిలొ లేకున్నను లేదా సుదూర ప్రాంతములో నున్నను వారి ప్రేమలో మార్పు కన్పించకపోగ ఆ దూరం వారిరువురిలో ప్రేమను పెంచుచు ఆ ప్రేమ బలపడుటకు దోహదపడును. అలాంటి సందర్భమున విగ్రహాల సహాయంతో దైవమును అన్వేషించువారు స్వచ్ఛమైన, సత్యమైన దైవభక్తిని ఎప్పుడు ప్రదర్శించగలరు. వాస్తవానికి విగ్రహం వలన అతని ఏకాగ్రత అతి పవిత్రుడైన, పరిపూర్ణుడైన, రూపవంతుడైన దైవంపై కేంద్రికృతం కాజాలదు. అందుకే మానవుడు తన భక్తిని స్వయముగా పరీక్షించుకొనవలయును, అంతేగాక ఒక హృధయఘోష గల ప్రేమికుని వలె పచార్లు చేస్తున్నప్పుడు, కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు మొత్తంనకు అన్నివేళల అనగా నిద్రలొ, మెళుకువలొ అతని ప్రియురాలి రూపురేఖలు కన్పించినట్లు, వారికి కూడ పూర్తి ఏకాగ్రత కల్గినచో అప్పుడు తమలో దైవభక్తి, దైవజ్యోతి మరియు దైవానుగ్రహము ఉన్నట్లు ఖచ్చితముగా విశ్వసించవలెయును. కాని ఒకవేళ మాధ్యమిక వస్తువుల వలన లేదా అంతరించి పోయే బాంధవ్యాల వలన, లేక ఇతర ఆటంకముల వలన అతని ఏకాగ్రత తప్పినచో, అంతేగాక ఒక క్షణం కూడ దైవ ధ్యానం నుండి హృదయం మళ్ళినచో అతను భక్తుడు కాదని, అతనిలో ఎలాంటి భక్తి లేదను సత్యమును నేను తెల్పుచున్నాను, అందుచేతనే సత్యవంతులకు లభించే ఆ కాంతి, తేజస్సు వారికి లభించదు. ఈ స్థితిలోనే చాలా మంది జనులు మోసపోయి దైవాన్నే వ్యతిరేకిస్తారు, మూర్ఖులు వారి భక్తిని పరీక్షించుకో కుండానే, సరి చూసుకో కుండానే దేవుని పట్ల చెడు అభిప్రాయాన్ని వ్యక్తపరుచుతారు. కావున నా దృష్టిలో దేవుడు అంతర్యామిగా ఉండడము వలనే మానవుని ప్రయత్నములు, అదృష్టము వృద్ధి చేందుతాయి. ఆవిధముగా అతని ఆధ్యాత్మిక శక్తులు పరిశుభ్రమై పునరుద్దరించ బడుతాడు. తద్వారా అతనిలో తేజస్సు వికసించుతుంది. నేను పదే పదే ప్రకటనలు చేస్తూ ఉంటాను. అంతేగాక ప్రజలకు అనుభవ పాఠాలు నేర్పించడం కొరకు ఆహ్వానిస్తూంటాను. అందుకు కొందరు కిరాణంకొట్టు వారమని, మరికొందరు మరికొందరు మరో విధముగా పిలుస్తూంటారు. ఏమైనప్పటికి ఆ మూర్ఖుల అపవాదనలను ఆలకిస్తూ, భూమండలము మీదనున్న ఆఫ్రికా, అమెరికా, మొ॥ వివిధ ధేశ ప్రజలందరికి ఈ అవతరణ యొుక్క ముఖ్య ఉద్ధేశమును తెల్పుదును.

ఈ అవతరణ ఉద్దేశము నేను తిలకించిన ఆ మాదవుని సన్నిధికి మానవులందరిని చేర్చుమార్గమును చూపుట తప్ప మరొకటి కాదు, అధే విధముగా కథలు, గాధల ధ్వారా మార్గదర్శనం చూపకుండ మేము మా అస్థిత్వం, మరియు జీవనం ద్వారా దేవున్ని అంగీకరింపజేయగోరితిమి.

ఇదే సరైన మార్గము, దేవుని మార్గములో ఏవరైన వడివడిగా అడుగులు వేయుదురో వారి వైపు దేవుడు అంతకు మించిన వేగంతో రావడం జరుగుతుంది. ప్రపంచములో మనము రోజు చూస్తునే ఉంటాము ఒక ప్రముఖ వ్యక్తి అనుగ్రహం కోసం వినయ, విధేయతలు పాటించవలసి వచ్చిన్నప్పుడు అనంత శక్తివంతుడు, అద్వితీయుడైన ఆ దైవపు సమీప్యము కోరువారు తమలో ఈ లక్షణాలను అలవర్చుకోకూడదా?

జప్తియందుంచుకోగలరు ! అపహాస్యమునకు కారణమయ్యే స్థితి, అధమ స్థితిని దేవుని పౌరుషం ఏనాడు కోరుకోదు. అందుకు ఏమాత్రం సహించడు, వాస్తవానికి అతదు ఒక్కడే, అతనికి సాటి మరెవ్వరు లేరు, అతడు తన భక్తుడిని కూడ ఏకేశ్వరాదకుడిగా, సర్వ శక్తివంతుడిగా తీర్చిదిద్దుతాడు, ప్రపంచ అధికార విషయంలో అతడిని ఏవ్వరు ఎదుర్కొనలేరు, దిశలన్నింటి నుండి దాడులు జరుగును. ప్రతి దుండగుడు అతని శక్తి సామర్ధ్యములను అంచన వేయుటలో పొరపాటు పడుచు అతనిని అంతము చేయుదునని తలచుకొనును, కాని చివరికి అతడు సురక్షితంగా బయటపడుట వెనుక ఒక అధ్వితీయ క్రియ ఉన్నదని వారికి అర్ధం అవుతుంది. ఎందుకనగా ఒకవేళ దుండగునికి ముందే ఈ విషయం తెలిసినచో అతడు ఆ దాడి చేయడు. కావున దైవ సన్నిధిలో ప్రాముఖ్యతను సంతరించుకున్న వ్యక్తులు, అధే విధముగా ప్రపంచములో దైవ అస్థిత్వము, ఉనికికి ఉదాహారణగా నిల్చువారు చూడడానికి సాధరణంగానే ఉంటారు. తమతో పోటిపడి విజయం సాధాంచలేదని వ్యతిరేకులందరు భావిస్తారు, ఎందుకనగా ప్రయత్నయులు, పన్నాగముల ఫలితము వారిని ఇచటకే చేర్చును. కాని ఎప్పుడైతే అతడు వారి పన్నాగముల నుండి సురక్షితంగా, క్షేమంగా , గౌరవంగా బయటపడుతాడో ఇది మానవశక్తి వలన జరిగినచో ఇలా సురక్షితంగా బయట పడడం అసాధ్యము అని వారు ఆశ్చర్యపోతారు, వాస్తవానికి అతడు సురక్షితంగా బయటపడడం మానవ శక్తి వలన సాధ్యము కాదు, అది కేవలం దేవుని అనుగ్రహామే. కావున దేవుని సామిప్యము పొందిన వారిపై ఎందుకు దాడులు సంభవించునో ఈ సంఘటనలతో అర్ధమై ఉంటుంది. వివేకం, విజ్ఞానం లేని వారందరు ఈ దాడులను అవమానంగా భావిస్తారు, కాని అవమానముల తదుపరి వారికి గౌరవం, ప్రాముఖ్యత సంతరించుతాయి అని అవి దేవుని అస్థిత్వం, ఉనికికి ఒక ఉదాహారణ అని ఆ మూర్ఖులకు తెలియదు. అందుచేతనే అగ్గి వారికి దైవాంశసం భోదకులు అని అంటారు.

❁ ❁ ❁




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు విహారమునకు తమ మిత్రులతో కలిసి బయటకి వెళ్లిరి. మార్గమధ్యలో అల్లాహ్ అనుగ్రహముల, సహాయముల ప్రస్తావన వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సత్యమును ప్రకాశింపజేయుటకు, ఈ సంఘమును బలపరచుటకు అలాహ్ ఎంతో అధికముగా శ్రద్ధ ప్రదర్శించుచున్నాడు. అయినను ప్రజల కనులు తెరుచుకోవడం లేదు. మరల ఇట్లనిరి ఒక వ్యతిరేకి నాకిట్లు వ్రాసెను. మీ వ్యతిరేకతలో ప్రజలు ఎలాంటి తగ్గుదల చేయలేదు. కాని మాకు ఒక విషయము అర్థము కావడం లేదు. ఇంత వ్యతిరేకత ఎదురైనను మీరు ప్రతి విభాగములో సఫలమగుచున్నారు.

వారితో అల్లాహ్ వాగ్దానములున్నందు వలన ఈ ఫలితములు అప్పుడు ఏర్పడినవి. అప్పుడే కాదు నేడు కూడ వ్యతిరేకులు ఎంతో కృషి చేయుచున్నారు. కాని అల్లాహ్ కృపానుసారము ఈ సంఘము ప్రగతి చెందుచున్నది. ప్రపంచములోని ఏ కోణములోనైనను వ్యతిరేకులు అహ్మదీయులను అణగదొక్కుటకు కృషి చేసినారో అల్లాహ్  ఆయా దేశములలో అహ్మదీయుల త్యాగముల ప్రమాణములను పెంచినాడు. మరియు ప్రపంచములోని ఇతర దేశములలో కూడ జమాఅత్ అభివృద్ధికి మార్గములను తెరిచెను. కేవలము మనము మన ప్రయత్నంతో అభివృద్ధికై ప్రయత్నించినచో ఎన్నటికి సఫలము కాకుంటిమి. నిస్సందేహముగా అహ్మదియ్యత్ అల్లాహ్ నాటిన మొక్క, అల్లాహ్ ఏ విధముగా అనుగ్రహించుచున్నాడో, ఏ విధముగా ప్రజల హృదయములను తెరుచుచున్నాడో, ఏ విధముగా అహ్మదియ్య సందేశము వారి వరకు అందించుచున్నాడో సూచించు పలు దైవానుగ్రహ సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

నైజేరియా ముబల్లిఘ్ సిల్సిలా ఇట్లు వ్రాసిరి. ఒక ప్రచార పర్యటనలో భాగంగా ఒక మట్టి దారిని అనుసరించితిమి. దారి పొడవున ప్రచారము చేసితిమి. మూడు రోజుల తర్వాత అదే దారిన తిరిగి వచ్చుచుండగా ఒక చోట ప్రజలు మమ్ములను నిలిపివేసి మేమందరము మీ  రాక కొరకు ఎదురు చూచుచున్నాము. మీరు మా ఇమామ్ గారి వద్దకు రాగలరని అనిరి. మేము ఇమామ్ గారి వద్దకు చేరుకోగా ఇమామ్ గారిట్లనిరి, మాకు ఇప్పుడే మీరు బైఅత్ ఫారం ఇవ్వండి – మేమందరం బైఅత్ చేయదల్చుకున్నాము, బైఅత్ చేయడంలో తొందర పడకండి అని నేను వారికి నచ్చజెప్పడం జరిగింది. అల్లాహ్ మాకు సంతృప్తి కల్గించెను. అందుచేత జమాఅత్ సత్యములో మాకు ఎలాంటి సందేహము లేదు. అల్లాహ్ ఏ విధముగా సంతృప్తి కలిగించెను. అను సంఘటనను వారిట్లు తెలిపిరి. మీరు ఇక్కడి నుండి వెళ్లిపోయిన తర్వాత మారాది నగర వహాబీల పెద్ద ఇమామ్ గారు తమ బృందముతో కలిసి ఇక్కడికి వచ్చి, ఇట్లనిరి. అహ్మదీయులు అవిశ్వాసులు అవిశ్వాసులను మీరెందుకు మస్జిద్‌లోకి వచ్చి ప్రచారము చేయుటకు అనుమతించిరి, ఇలా ఎందుకు చేసారు అని ప్రశ్నించగా, ఇదే భేదము మీలో అహ్మదీయులలో యున్నదని ఇమామ్ గారనిరి. మీరిక్కడికి వచ్చినప్పటి నుండి అవిశ్వాసము తప్ప మరేమి మాట్లాడలేదు. కాని అహ్మదీయులు ఇక్కడ వున్నంత వరకు పవిత్ర ఖుర్‌ఆన్, హదీసు తప్ప మరేమి మాట్లాడలేదు. దీని వలన అహ్మదీయులు అవిశ్వాసులైనచో మాకు వారి అవిశ్వాసము ఇష్టమే, దీనితో వహాబీల పెద్ద ఇమాం అప్రతిష్ఠపాలై వెనుదిరిగి వెళ్ళి పొయిరి, గ్రామస్థులు మన ముబల్లిఘ్, మురబ్బిగారిని బైఅత్ ఫారం ఇవ్వమని పదే పదే కొరగా ఆ సమయంలో వారి వద్ద ఫారం లేకుండేను కాని తదుపరి బైఅత్ చేయించడం జరిగినది. అల్లాహ్ కృపానుసారము అక్కడ బైఅత్‌లు అయి ఒక పెద్ద జమాఅత్ ఏర్పడినది.

తన్జానియా నుండి టబూరియా ముబల్లిఘ్ సిల్సిలా ఇట్లు వ్రాసిరి. ఇక్కడ ఒక పెద్ద జమాఅత్ ఎర్పడినది. ఈ జమాఅత్ టబూరియా నగరము నుండి 35 కి॥ మీ॥ దూరములో గలదు. ఒక అహ్మదీ మిత్రుడు సులెమాన్ జుమా గారి ద్వారా ఇక్కడ జమాఅత్ ఏర్పాటైనది. వారక్కడికి వెళ్లి ప్రచారం చేస్తు లీఫ్‌లెట్స్ పంచి పెట్టెవారు. తద్వారా అక్కడ కొందరు బైఅత్ చేసిరి. అనంతరం ముఅల్లిమ్ సిల్సిలా పదే పదే అక్కడ పర్యటించి ప్రచారము చేసిరి. తద్వారా మరి కొందరు బైఅత్ చేసిరి. అల్లాహ్ కృపానుసారము అక్కడ ప్రతి రోజు జమాఅత్ పెరుగుచున్నది. జమాఅత్ సభ్యులు బీదలైనను విశ్వాస కాంతితో నిండియున్నారు. స్వయం సహాయము క్రింద అక్కడ మట్టితో ఒక మస్జిద్ నిర్మించుకొనిరి. చందా వ్యవస్థలో కూడ అందరు చేరినారు.

మాలీ అమీర్ గారిట్లు వ్రాసిరి. తీజానియా వర్గ ఒక పెద్ద ఇమామ్ ఆదమ్ తిన్కా గారు బైఅత్ చేసిరి.  బైఅత్ చేయుచుండగా వారిట్లు తెలిపిరి. చాలా కాలము నుండి జమాఅత్ కేసెట్లు, రేడియోలు వినుచుండిరి. మాలీలో అల్లాహ్ కృపానుసారము మన రేడియో స్టేషన్లు నుండి జమాఅత్ కృపానుసారము ఎఫ్.ఎమ్. రేడియో స్టేషన్ సుమారు 70, 80 మైళ్ల దూరము వరకు విస్తరించియున్నది. విస్తృతంగా ప్రచారము జరుగుచున్నది. వారి స్వర్గీయ తండ్రి ఆదమ్ గారు తీజానియా వర్గములో పెద్ద ఇమామ్‌గా యుండిరి. అ ప్రాంతములోని 93 అన్యారాధన గ్రామాలను వారు ముస్లిములుగా మార్చిరి. ఒక రోజు వారు స్వప్నములో ఇట్లు చూచిరి. అహ్మదియ్యత్ నిజమైన మార్గము. అతడు అనగా వారి కుమారుడు అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేయుటకు చాలా కృషి చేయవలెనని వారి స్వర్గీయ తండ్రి ఆదమ్ సూచించిరి.

అనంతరం వారు ముఅల్లిమ్ గారితో సమావేశమై, మా ముఅల్లిమ్ గారితో కలిసి ఒక గ్రామమునకు ప్రచారమునకు వెళ్లిరి. ఆ గ్రామస్తులు గతములో అన్యారాధకులుగా యుండిరి. వారి తండ్రి వలన ముస్లిములైరి. ఆ గ్రామ ఇమామ్ ప్రస్తుతము 87 సం॥ వయస్కులు ఆదమ్ గారికి సమీప మిత్రులుగా యుండిరి. వీరు వారిని కలిసినప్పుడు వారు రేడియోలో జమాఅత్ ప్రచారం వినినట్లు, వాస్తవానికి జమాఅత్  అహ్మదియ్యదే సరియైన మార్గమని, అంతేగాక వారు ఆదమ్ తిన్కారా గారిని ఈ సందేశమును వ్యాపించజేయుటకు. చాలా ప్రయత్నించవలెనని ఉపదేశించిరి, ఈ విధముగా ఆ ఇమామ్ గారు స్వప్నంలో వారి తండ్రి వినిపించిన పదాలనే వినిపించెను, అనగా తండ్రి స్నేహితుడి ద్వారా ఆ పదములనే పలికించడం జరిగినది. ఆ రాత్రి వారక్కడ ప్రచారము చేసిరి. అల్లాహ్ కృపానుసారము 3400 మంది బైఅత్ చేసిరి.

అధే విధమగా సగ్రాలడాక అనే మరో గ్రామానికి ప్రచార నిమిత్తం వెళ్ళిరి – అచట జనులు సమావేశమవడంతో వారికి ప్రచారం చేసిరి, కొద్ది సమయం తరువాత కొంత మంది అచట నుండి వెళ్ళిపోయిరి, దాంతో అచట అహ్మదీయులెవ్వరు లేరని ఆలోచించసాగిరి, కాని వారి ఆలోచనలకు భిన్నంగా వెళ్ళినవారిలో కొందరు వారి గృహాలకు వెళ్ళి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు నా ఫొటోలను మరియు కొన్ని లీఫ్ లెట్స్‌ను తమతో తీసుకవచ్చి మీరు పచారం ప్రారంభించినప్పుడే  మా స్వర్గియ సోదరుడు తెల్పిన జమాఅత్ వారేనని అర్థం అయినట్లు తెల్పిరి, మరల వారు ఇలా తెల్పిరి, వారి  ఒక సోదరుడు గౌస్సాఫనగారు ఘాన వెళ్ళి, అచటనే అహ్మదియాత్‌ను స్వీకరించిరి, తరువాత వారు బోర్కీనఫాసు పట్టణంలోని బూబూజులుసొలో నివాసం ఎర్పర్చుకొనిరి, 2010లో వారు మమ్ములను కలవడం కొరకు వచ్చినప్పుడు వారి వద్ద ఫోటోలు, పుస్తకాలు ఉండెను, అతను ఇచట ఆనార్యోగం చెంది ఇచటనే పరమపదించెను, నేడు అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను మా వద్దకు తిసుకవచ్చాడు, దీనిని గూర్చిన ప్రచారం మా సోదరుడు చేసేనాడు, మా గ్రామ ప్రజలందరం బైఅత్ చేస్తాము, ఆ రోజు అల్లాహ్ అనుగ్రహం వలన సుమారు 1000 మంది జమాఅత్‌లో చేరిరి,

మాలీ రీజన్‌లోని జీమా నుండి అక్కడి ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి, ఒక రోజు మా రీజన్‌లోని ఒక అహ్మదీ అబ్దుస్సలాం తరావ్డె గారు తమ సమీప గ్రామమునకు వెళ్లిరి. అక్కడి గ్రామస్తులు వారితో ఇట్లనిరి. ఇక్కడ చాలా కాలము నుండి వర్షము కురవడం లేదు, మీ జమాఅత్ నిజమైనచో వర్షము కొరకు దుఆ చేయలగరు. ఒక వేళ వర్షం కురిసినచో మీ జమాఅత్ స్వచ్ఛమైనదని మరియు దేవుని సహకారం మీకు గలదని  మేము  విస్వసించుదుమనిరి. అప్పుడు అబ్దుస్సలాం గారు నవాఫిల్ సల్పిరి, ధుఖంతో దుఆ చేసిరి, ఓ అల్లాహ్! నీ మహ్దీ సత్యనిదర్శనం కోసం ఈ రోజే ఇచట వర్షాన్ని కురుపించుము. ఈ ముఅల్లిమ్ గారు అక్కడి నివాసులే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనము చూపుమని వారు దుఆ చేసిరి. ఆ దుఆ తర్వాత అక్కడ మేఘములు చేరడం మొదలయ్యెను. ఎంత భారీ వర్షము కురిసీనదనగా నలు వైపుల నీరు చేరినది.

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో  ప్రవక్త వచ్చియున్నాడు.  కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు  నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

కొద్ది సమయము తర్వాత ప్రజలు అబ్దుస్సలాం గారి వద్దకు వచ్చి అహ్మదియ్యా జమాఅత్ సత్యమైన, దైవ జమాఅత్ అని మాకు తెలిసినదని అనిరి. ఈ విధముగా గ్రామము మొత్తము అహ్మదియ్యత్‌లో చేరెను.

చూడండి అల్లాహ్ తాలా ఏ విధంగా ప్రజలకు నిదర్శనం చూపిస్తున్నాడు అన్ని చోట్ల నిదర్శనం చూపించవలసిన అవసరం లేదు, కాని అచటి ప్రజల నిర్మలమైన తత్వం వలన వారికి మార్గదర్శంను చూపించదల్చాడు కావున అందుకే అచట నిదర్శనం బహిర్గతమైనది.

మన ఒక ఘానా మాబల్లిఘ్ యూసుఫ్ ఎడ్వసాయి స్థానిక మిష్నరి గారుండిరి. వారు మృతి చెందినారు. తన ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. లాంబూవా అను ఒక ప్రాంతము మన దాయి ఇలల్లాహ్ అబ్దుల్లాహ్ గారు ప్రాంతీయ ప్రజలకు ప్రచారము చేయుచుండిరి. ప్రచారము మధ్యలో ప్రజలు వర్షము కొరకు దుఆ చేయగలరని అనిరి. తాను ఇమామ్ మహ్ది సందేశము అందించుటకు ప్రచారము చేయుచున్నందున దుఆ ఆమోదించబడి, రాత్రి వర్షము పడునని వారు ప్రకటించిరి. అల్లాహ్ కృపాను సారము అదే రాత్రి ఒంటి గంటకు భారీ వర్షము కురిసెను. ఈ దుఆ ఆమోద సంకేతమును దర్శించి ఆ ప్రాంతములో పెద్ద సంఖ్యలో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

ఆయూరికోస్ట్ అమీర్ గారి నివేదిక ప్రకారము క్రొత్తగా బైఅత్ చేసిన ఫాతిమా గారిట్లు తెలిపిరి. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తర్వాత వారికి నిజమైన సంతృప్తి, విశ్రాంతి లభించినది. నిజమైన ఇస్లాం వారికి అహ్మదియ్యత్ ద్వారా లభించినది. ఇస్లాంను అనుసరించుట సులువుగా మారెను, ఇస్లామేతర వ్యవహారాలన్ని విడనాడడం జరిగింది. ఎందుకనగా అహ్మదియ్యత్ విద్యే అసలైన ఇస్లాం విద్య. అన్ని రకాల ఇస్లామేతర వ్యవహారాలు, కష్టాలు, తలంపుల నుండి విముక్తి లభించినది. నేను తుది శ్వాస వరకు అహ్మదియ్యత్‌లో యుంటానని వారు ప్రతిజ్ఞ చేసిరి.

కావున స్వచ్ఛమైన విధానాన్ని అనుసరించాలి, కేవలం నోటితో బైఅత్ చేసినాము అనడం ఏ మాత్రం ప్రయోజనాన్ని కల్గించదు. అన్ని రకాల ఇస్లామేతర చర్యల నుండి దూరం ఉండడం, స్వచ్ఛమైన ఇస్లాం ఆచారాన్ని ఆచరించడమే అసలైన బైఅత్, నూతన అహ్మదీయులు ఏ లక్ష్యములతో అహదియ్యత్‌ను స్వీకరిస్తూన్నారో పూరాతన అహ్మదీయులు కూడ ఒక వేళ కొన్ని సందర్భాలలో నిర్లక్ష్యం వహిస్తుంటారు. అయినను ఆ లక్ష్యంను తమలో కల్పించుకొని సాధన కొరకు కృషి చేయాలి, లేనిచో నూతన అహ్మదీయులు రాబోయే కాలంలో మీకు గురువులుగా మారవచ్చును.

ఆయూర్‌కోస్ట్ నుండి ఒక నూతన అహ్మదీ స్నేహితుడు త్యోరేఉల్ వలిసాహిబ్ ఇలా లేఖ వ్రాసిరి, బైఅత్ చేసిన పిదప వారి ఆధ్యాత్మికత అభివృద్ధి చెందింది, నమాజులలో ఇష్టం, ప్రీతి, ఆనందం కల్గుతుంది, ఆచరణలో కూడ మార్పులు వచ్చాయి, అహ్మదియ్యత్ అనగా వాస్తవమైన ఇస్లాంను ఆచరించడం సులువుగా మారింది, అంతే కాకుండ దైవ పారాయణం వలన విజ్ఞానం, వికాసం పెంపొందడం జరుగుతుంది, సుదూర ప్రాంత ప్రజలు అహ్మదీయ్యత్‌ను స్వీకరించిన పిదప వారిలో పై విధంగా మార్పులు జరుగుతున్నాయి, ఆచరణలో మార్పులు సంభవిస్తున్నాయి, అల్లాహ్, తాలాతో అనుభంధం ఏర్పడుతుంది, ఈ విషయాలనే ప్రతి అహ్మది సాధించుటకు ప్రయత్నించవలెను.

గనీకనాకరి మబల్లిఘ్ ఇంచార్జి ఇట్లు వ్రాసిరి. ఒక మిత్రులు సిలా గారు తమ గ్రామములో మస్జిద్ నిర్మించుటకై అహ్మదియ్య జమాఅత్ నుండి సహాయము పొందుటకు మిషన్ హౌజ్ వచ్చిరి. నేను వారికి జమాఅత్‌ను పరిచయం చేసినాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనము గురించి తెలిపినాను. సుదీర్ఘ సంభాషణ తర్వాత వారు ఎంతో ఆనందపడి ఇట్లనిరి. మీరు మా కనులు తెరిపించిరి. ఈ సందేశము అందరికి తెల్పుటకు మీరు మా గ్రామము రాగలరని నా కోరిక. కార్యక్రమము ప్రకారము వారు ఆ గ్రామమునకు వెళ్లిరి. అల్లాహ్ కృపానుసారము గ్రామము మొత్తమే కాక సమీప ఐదు గ్రామములు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరెను.

ఈ మిత్రుడు సిలాసాబ్ గారు మరల ఇట్లనిరి, ఎప్పుడైతె నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి బైఅత్ చేసితినో అప్పటి నుండీ నాలో ఒక ఆధ్యాత్మిక మార్పు కల్గినది, దీనిని పూర్వంలో నేనెప్పుడు అనుభవిచలేదు, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతను తన ఇద్దరు కుమారులను అంకితం చేసిరి. వారి కుమారులలో ఒకరు జామిఅ అహ్మదియ్య సీరాలియోన్‌లో చేరెను, మరొకరు రాబోయే సంవత్సరం చేరును, మరల ఇలా తెల్పిరి. సంవత్సరముల నుండి వేదుకుతున్న ఆనందం నాకు ఈ విధంగా లభించింది.

బెనైన్ తింగ్ రీజన్ మబల్లిఘ్ ఇలా తెల్పిరి చాలా క్రితం ఇచట మసీద్ నిర్మాణం జరుగుచున్నప్పుడు ఒక క్రైస్తవ ఫాదర్ ఇక్కడి నుండి ప్రయానిస్తు ఇంతటి అందమైన మసీదును చూసి పొగడడం జరిగినది. అంతేగాక ఈ మసీద్ ఎవరిది అని తెలుసుకోక అక్కడ నున్న ముఅల్లిమ్ ఇస్‌హాక్ గారు మేమందరం అహ్మదీయులం. ఈ మసీద్ అహ్మదీయులు నిర్మించుకొంటున్నారు అని తెల్పిరి. అందుకు క్రైస్తవ ఫాదర్ నేను సవాలు నగరంలో చాలా కాలం ఉన్నను అచట అహ్మదీయుల ప్రచారం కూడ విని ఉంటిని, వీరు సత్యవంతులు, మీరు చాలా మంచి మతమును స్వీకరించిరి, మీరు ఆ మతమును సక్రమముగా అనుసరించుము. అని తేలియజేసిరి, అప్పుడు మఅల్లిమ్‌గారు వారిని ఇలా ప్రశ్నించిరి. మీ దృష్టిలో వీరు సత్యవంతులైనచో మరి మీరు ఎందుకు వీరి ధర్మమును స్వీకరించుటలేదు? అందుకు ఆ ఫాదర్ అహ్మదీయ్యత్ అనగా ఇస్లాం స్వచ్ఛమైన ధర్మము, మీరు ఈ ధర్మములోనే ఉండండి నేను తప్పని పరిస్థితిలో అచట ఉన్నాను, కాని వాస్తవానికి మీరే సరైనవారు.

కొందరికి ప్రపంచ భయం ఉండదు, తప్పని పరిస్థితులు ఉండవు, అలాంటి వారి కొరకు అల్లాహ్ తాలా వారి హృదయాలను తెరుస్తాడు.

కోంగోలోని ఒక క్రైస్తవ పాద్రీ గారు అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. వారిలో స్పష్టమైన మార్పు ఏర్పడినది. వారిట్లనిరి. నేను అనేక సంవత్సరములు పాద్రీగా పని చేసినాను. ప్రజలకు మత బోధన అందించినాను కాని అహ్మదియ్యత్‌లో లభించిన దైవ సామీప్య భావన, హృదయ సంతృప్తి ఇంతకు ముందు నాకు ఎన్నడు లభించలేదు. ఇప్పుడు అహ్మదియ్యతే నా సర్వము.

అల్‌జజాయిర్‌లోని ఒక మిత్రుడు తమ కుటుంబము అహ్మదియ్యత్‌లో చేరుట గురించి ఇట్లు వ్రాసిరి. వారి తల్లి స్వప్నములో ఇట్లు చూసిరి. ఒక సత్పురుషుడు వారి ఇంటికి వచ్చి, వారి పిల్లలకు ఇస్లాం బోధన అందించుచున్నారు. తద్వారా వారి గృహముపై సత్య స్వభావము పడెను. ఇంట్లో ఆ వ్యక్తి గూర్చి ఎంతో అభిమానము ఏర్పడినది. వారి తల్లి ఇలా వ్రాసిరి ఒక రోజు వారి కుమార్తె టీ.వీ. వీక్షించుచుండెను. వివిధ స్టేషన్లను మార్చుచుండెను. అకస్మాత్తుగా ఎమ్.టీ.ఏ. వద్ద ఆగిపోయెను. అప్పుడు నా ఫోటో చూచి నేను స్వప్నములో చూచిన వ్యక్తి వీరే అని ఆనందముతో గంతులేసిరి. అనంతరం నిర్విరామంగా ఎమ్.టీ.ఏ. వీక్షించడం మొదలు పెట్టిరి. తద్వారా నిరీక్షించబడుచున్న ఇమామ్ మహ్ది అవతరించిరని వారికి తెలిసినది. ఈ విధముగా నవంబర్ 2013 లో బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి.

ముబల్లిఘ్ ఇంచార్జ్ గనికనాకరి ఇట్లు వ్రాసిరి. గనీకనాకరి రాజధాని నుండి 200 కిలోమీటర్ల దూరంలో మీవ్‌యావి అను పెద్ద గ్రామమున్నది. వరుసగా సమావేశమైనందున దైవ కృపానుసారము గ్రామము బైఅత్ చేసిన తరువాత మరల వారు ఇలా వ్రాసిరి, నాకు ఉన్నటువంటి కష్టాలు, ఇబ్బందులన్నియు అహ్మదియ్యత్‌లో చేరడం వలన సంతోషంలో మార్పు చెందినవి, ఈ చెడు పరిసరాల ప్రభావం వలన పిల్లల క్రమశిక్షణ గూర్చి కల్గిన భయం జమాఅత్ క్రమశిక్షణ మరియు జమాఅత్ పరిసరాల ప్రభావంతో దూరం అయినది, అందుకే జమాఅత్ పరిసరాలలో తమ పిల్లలను తీసుకరావడం తప్పనిసరి, క్రొత్తగా వచ్చువారు ప్రయోజనం పొందుచున్నారు, నూతన అహ్మదీయులు, పురాతన అహ్మదీయులు, అహ్మదీయులందరు గుర్తుంచుకొనవలసిన విషయం ఏమనగా జమాఅత్ యొక్క శిక్షణలో పిల్లలను పెంచినచో వారికి సరైన క్రమశిక్షణ లబిస్తుంది, అందుకు మీరు సరియైన ఉదాహరణను ప్రదర్శించినచో క్రమశిక్షణ లబిస్తుంది, మా భాదలు, ఇబ్బందులన్నియు సంతోషంగా మార్పు చెందాయి అనే వారందరు మార్పు కోసం సకల ప్రయత్నాలు చేసినవారే.

ఆ విధముగానే మనకాంగో ముబల్లిఘ్‌గారు వ్రాస్తున్నారు, బకొంగోనే

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

రాష్ట్రపు కింజావుట్ నగరపు అహ్మదివాసి టోటుగారు ఒక స్వప్నం చూసిరి, అతను తాను నమాజు చేయు ప్రదేశమును అనగా కిబ్లాను ఇతర ప్రాంతంలో చూడడం జరిగినది. మిగిలిన వారందరు పురాతన ప్రదేశంలోనే నమాజు సల్పుచున్నారు, కాని వారు మరియు మరికొందరు వారి ఖిబ్లాను మరల్చుకొన్నారు, ఆ స్వప్నం వారికి అర్థంకాలేదు, తరువాత వారు ఇలా తెలిపిరి. క్రితం సంవత్సరం ఏదో విధంగా అక్కడి వారికి జమాఅత్ కరపత్రం లభించడంతో ఒక వ్యక్తి 260 కిలో మీటర్ల దూరం ప్రయాణంచేసి జమాఅత్ రాష్ట్ర కార్యాలయంనకు మిక్కిలి సమాచారం కొరకు చేరుకొనెను, అన్వేషణ పూర్తిగావించుకొని అతను వారి ప్రాంతమునకు తిరిగి వెళ్ళడం మరియు అతని ఆహ్వానం మేరకు ముఅల్లిమ్ గారిని పంపించడం జరిగినది. మన అల్లిమ్ గారు అచటకు చేరుకొని అసలైన ఇస్లాం భోదనను ప్రచారంచేయగా అతని బంధువులు, ఇతరులు కూడ అహ్మదియ్యత్ స్వీకరించిరి, అంతేగాక ముందే తన స్వప్నంను వినిపించిన వారందరికి ఆ స్వప్నభావం అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం స్వీకరణ అనే నిర్ధారించడం జరిగినది, దిని కారణంగా మరో 70 మంది జమాఅత్‌ను స్వీకరించిరి, దాని తరువాత అక్కడ కొన్ని రోజుల వరకు ప్రచార సదస్సు ఏర్పాటు చేస్తూ, మెడికల్ క్యాంప్ నిర్వహించిరి, అచట ఒక వైద్య విధ్యార్థి ఆ రోజే జమాఅత్‌ను స్వీకరించి మసీద్ నిర్మాణం కోసం తన ప్లాటును ఇవ్వడం జరిగినది (అల్‌హందులిల్లాహ్) బైఅత్‌ల పరంపర కొనసాగుచున్నది అక్కడి జమాఅత్ అభివృద్ధి పథంలో ఉన్నది.

ఇచట ఖిబ్లా మార్పిడి ఏదైతె ఉన్నదో వాస్తవానికి ఖిబ్లా ముస్లిములందరికి ఒకటే సాధారణ ముస్లిములకు అదే ఖిబ్లా, అహ్మదియ్య ముస్లిములకు అదే ఖిబ్లా, దాని భావం ఏమనగా కేవలం బాహ్యాంగా ఖిబ్లా వైపు ముఖం తిప్పడం కాదు మనస్ఫూర్తితో మార్పును కోరు కొనవలెను, కేవలం అల్లాహ్ యొక్క ఆరాధననే లక్ష్యంగా ఎంచుకొనవలెయును, కావున ఈ ఆరాధన పరిపూర్ణం కాదు హృదయాలు కూడ కేంద్రీకృతం కావలెను, నేను ఈ ఖిబ్లా వైపు ముఖమును కేవలం అల్లాహ్‌నే ప్రత్యేకంగా ఆరాధించాలి అనే భావనతోనే తిప్పాలి, దేవుని ఏకత్వం వాస్తవాన్ని గుర్తించుటకు ప్రయత్నించాలి.

ముబల్లిఘ్ ఇంచార్జ్ గనికనాకరి ఇట్లు వ్రాసిరి. గనీకనాకరి రాజధాని నుండి 200 కిలోమీటర్ల దూరంలో మీవ్‌యావి అను పెద్ద గ్రామమున్నది. వరుసగా సమావేశమైనందున దైవ కృపానుసారము గ్రామము మొత్తమే కాక ఇతర గ్రామములు కూడ అహ్మదియ్యత్‌లో ప్రవేశించినవి. ఇంత పెద్ద సంఖ్యని దృష్టియుందుంచుకొని ఇక్కడ ఒక స్థిరమైన జమాఅత్ ఏర్పాటు చేయాలని మేము భావించితిమి. జమాఅత్ వ్యవస్థ ఏర్పాటు కొరకు మేమక్కడికి చేరుకోగా సభ్యులు ముందుగానే మా కొరకు ఎదురు చూచుచుండిరి. వారిలో అక్కడి జామిఅ మస్జిద్ ఇమామ్ కూడ యుండిరి. వారు కూడ బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. ఇక్కడ మేము ఒక స్థిరమైన జమాఅత్ ఏర్పాటు చేయదలచితిమని చెప్పగా గ్రామ సర్పంచి ఇట్లనిరి. మా ధనము, సామాగ్రి అంతయు సమర్పించుచున్నాము. ఈ పెద్ద మస్జిద్ మీది. ఇంతే కాదు గ్రామం మొత్తం మీదే. మేము అతి విలువైన ఈ బహుమానమును మా జీవితములో పొందినందున మాకు ఎంతో సంతోషము గలదు. ఇప్పుడు మా కనులు తెరుచుకున్నవి. మాకు నిజమైన ఇస్లాం స్వరూపము కనిపించినది.

కాంగో అమీర్ గారు ఇలా వ్రాసిరి, ఇక సుదూర ప్రాంతమైన లుభుతులో జమాఅత్ సందేశం ఒక పాంప్లేంట్ వలనచేరినది, పాంప్లేంట్‌పై ఇచ్చిన ఈ మేయిల్ అడ్రస్‌తో వారు కేంద్రియ జమాఅత్‌తో అనుబంధమును కల్గినారు, దాంతో ప్రాంతీయ ముబల్లిఘ్ ఇంచార్జ్ ముస్తఫా మహమూద్ సాబ్‌ను వారి వద్దకు పంపబడెను, వారు అచట మూడు నెలలుపాటు ఉండి జమాఅత్ సందేశాన్ని ఇవ్వడం జరిగినది, క్రైస్తవుల తో, సున్ని ముస్లిములతో కొన్ని రోజుల వరకు ప్రశ్నలు జవాబుల సమావేశాలు కొనసాగాయి, చివరకు వారు రిపోర్టు ఇచ్చారు. అల్లాహ్ అనుగ్రహం వలన అచట జమాఅత్ ఏర్పడినది. 60 మందికి పైగా బైఅత్ చేసి జమాఅత్‌లో చేరడం జరిగినది. ఆ జమాఅత్ సభ్యులలో స్వచ్ఛత ఎంతగా అభివృద్ధి చెందినదిగా జూన్ 2014లో నిర్వహించిన జల్సాకు 600 కి.మి. దూరాన్ని పడవ ద్వారా ప్రయాణించి చేరుకోవడం జరిగినది.

ఐరోపా ఖండంలో నివసించేవారికి, అభివృద్ధిచెందిన దేశ ప్రజలకు 600 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయడం ఎంత కష్టతరమో తెలియదు, ఆరు గంటలలో ప్రయాణించెదరు అందురు, కాని దారులు సరిగా లేని, ప్రయాణ సాధనాలు సరిగా లేని ప్రాంతంలో ప్రయాణం చేయడం చాలా కష్టతరమే, అంతేగాక ఇచటి కాంగో ప్రాంతములో నదులు ఎక్కువగా ఉండడం వలన సరైన రహదారులు కూడ వేయలేదు, పడవల పైన ప్రయాణించవలసి ఉంటుంది 300 కిలోమీటర్ల ప్రయాణం పడవ ద్వారా, మరో 300 కిలోమీటర్ల దూరం రహదారుల వెంట ప్రయాణించడం జరిగినది. రహదారి ప్రయాణానికి అతడి వద్ద ధనం లేనందున అతని స్నేహితుని నుండి ఒక విరిగిపోయిన సైకిల్‌ను బదులు తీసుకొని ప్రయాణించడం జరిగినది. అతను చేసిన ఇంతటి కష్టతరమైన ఈ ప్రయాణాన్ని ఊహించుకోవడానికే ఐరోపా వారిని భయభ్రాంతులకు గురి చేస్తుంది, సుమారు మీ ఊహలకు కూడ అంది ఉండదు, ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి, ఒక వేళ అతను ప్రయాణించిన సైకిల్ దుస్థితి చూసినచో విరిగిన ఈ సైకిల్‌తో ఇంత దూరం ఎలా ప్రయాణించాడు అనేది ఎవరికి నమ్మకం కలుగదు, ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహం మాత్రమే, ఈ నూతన అహ్మదీయుల విశ్వాసాన్ని ఈ స్థాయి వరకు చేర్చుతుంది.

అదే విధంగా మన మరో ముబల్లిఘ్ గారు లుంగి నుండి ఇలా వ్రాసిరి, లుంగి రీజన్‌లో గత సంవత్సరము ఒక గ్రామ ప్రజలకు జమాఅత్ సందేశం అందించడం వలన వారు బైఅత్ చేసి జమాత్‌లో చేరుటకు సిద్ధపడిరి. కాని సౌది అరబ్ దేశంలో విధ్యను అభ్యసించి వచ్చిన ఒక ఇమామ్ ఆ ప్రజల వద్దకు వెళ్ళి జమాఅత్‌కు వ్యతిరేకంగా ఎన్నో విషయాలు దుష్ప్రచారం చేయడం జరిగినది. అందు వలన వారు బైఅత్ చేయుటను వ్యతిరేకించిరి. మరల ఇలా వ్రాసిరి. జల్సా సాలన సెరిలెనన్‌కు వారందరిని ఆహ్వానించడంతో పాటు ఆ ఇమామ్ గారికి ఆహ్వానం ఇవ్వడం జరిగినది. ఆ ఇమామ్ గారు జల్సాలో పాల్గొని కార్యక్రమాలన్నియు శ్రద్ధతో వీక్షించెను, రెండో రోజు రాత్రి వేళ తమ ప్రాంత ప్రజలతో ముబల్లిఘ్ గారిని కల్సుకొని దేవుని సాక్షిగా చెబుతున్న జమాఅత్ అహ్మదియ్య సత్యమైనది. ఇక పై నేనెప్పుడు జమాత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయను అంతెగాక ఏవరైతె బైఅత్ చేయదల్చుకున్నారో వారందరిని బైఅత్ చేయమని తెల్పుదును అని అందరి సమక్షంలో ప్రమాణం చేసిరి. అయితే కేవలం ప్రజల విశ్వాసాన్ని చెడగొట్టే వారు కాకుండ ఇలాంటి కొందరు సహృదయులు, సత్యప్రియులైన పండితులు కూడ ఉన్నారు.

కబాబీర్ నుండి ప్రత్యక్ష ప్రసారమగుచున్న ఎమ్.టీ.ఏ. లో మన హాఫిజ్ ముహమ్మద్ ఇటలీ గారు ఇట్లనిరి. దానిని చూచి నేను గత అరు మాసముల నుండి హృదయములో బైఅత్ చేసినాను. ఇందుకు అల్లాహ్ సాక్ష్యము. కాని నేనింత వరకు బైఅత్ ఫారమ్ నింపి పంపలేక పోయినాను. నేను ఒంటరిగా యుంటున్నాను. సత్యమును నేను గ్రహించినందున నాకు ఎంతో ఆనందము గలదు. ఇమామ్ మహ్ది సత్యమునకు నేను కూడ ఒక సంకేతమును, అదెలా అనగా 2008 సం॥లో నేను మొదటి సారి అనుకోకుండా ఎమ్.టీ.ఏ. చూచితిని. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ఉపసంహరణ గురించి చర్చ జరుగుచుండెను. అప్పుడు నాకు మీ గురించి లేదా ఇమామ్ మహ్ది గురించి ఏమి తెలియదు. కార్యక్రమము నచ్చినందున క్రమంగా చూడసాగితిని. ఆ తర్వాత జిన్నాతుల వాస్తవము గురించి అల్‌హవారిల్ ముబాషిర్ కార్యక్రమము చూచినాను. ఈ కార్యక్రమము ద్వారా నేను జమాఅత్ సత్యమును అంగీకరించినాను. అనంతరం ఆ పరంపర కొనసాగినది. హజ్రత్ మసీహ్ శిలువ మరణము నుండి రక్షించబడి మృతి చెందిన విషయముపై 2013 లో ప్రసారమైన కార్యక్రమమును చూచి చాలా సంతృప్తి చెందినందున బైఅత్ చేయలేక ఉండలేకపోతిని. ఇప్పుడు ఈ కార్యక్రమము ద్వారా నేను నా బైఅత్ ప్రకటన చేయుచున్నాను.

ఆల్‌జజాయిర్ నుండి అబ్దుల్ హకీమ్ గారిట్లనిరి. నేను 1990 దశకంలో సివిల్ డిఫెన్స్ స్క్వాడ్‌లో చేరితిని. అప్పుడు దేశములో మతపరమైన సంస్థలు ఇస్లాం పేరున ఉగ్రవాదమును వ్యాపించుచుండెను. ప్రజలను హతమార్చి ధనమును దోచుకునేవారు. (ఇస్లాం పేరున పని చేయుచున్న అన్ని ఉగ్రవాద సంస్థల కార్యమిదే) మరల ఇలా తెల్పిరి, అలాంటి వారి నుండి ధనాన్ని కాపాడటమే మా కర్తవ్యం. మేము ఇస్లాం నుండి చాలా దూరంలో ఉంటిమి. కాని మేము ఈ దుస్థితి నుండి మార్పుకోసం అల్లాహ్ సన్నిధిలో చాలా దుఆలు చేసేవారము, ఒక ముసల్మాను తోటి ముసల్మాను సోదరుడుని చంపాలని ఎలా ఆలోచించగలడనే విషయంపై మేము చాలా ఆశ్చర్యపోయోవారము. అది కూడ జిహాద్ మరియు ఇస్లాం నామంపై. ఒక వేళ ఇమాం మహ్ది వచ్చినచో ఇలాంటి ఆదేశాన్ని ఆజ్ఞాపించునా? ముసల్మానులలో ఇన్ని బేదభావాలు, అవిశ్వాస ఫత్వాలు ఉన్నా కూడ అతని హస్తముపై ఎలా ఏకం కాగలరు? మరల ఇలా తెల్పిరి. ఒక చిరకాల మిత్రుడు అబ్బాస్ గారు అహ్మదీ అయి యుండిరి. కాని నాకా విషయము తెలియదు. వారొక సారి నాతో కలిసి వివిధ అంశముల గురించి సంభాషించిరి. నేనింతకు ముందు వినని, తెలివికనుగుణంగా నున్న, హృదయము సంతృప్తి చెందునటువంటి పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణ వారు వినిపించిరి. ఆ స్నేహితుడు నాతో ఇలా తెల్పెను ఒక శతాబ్దం పూర్వమే అల్లాహ్ తాలా ఇమాం మహ్దిని భారతదేశంలో ప్రకటింపచేసాడు, మరియు రచన వివేక విజ్ఞాన పరమైన ఆయుధాలతో పంపడం జరిగినది. వాటి దార్వా అతను పేరు గాంచిన ఫాదర్‌లను ఓడించడం జరిగినది. నేడు వారి జమాఅత్ ఈ కార్యక్రమంపైనే ప్రయాణం కొనసాగిస్తున్నది. ఇది వినిన వెంటనే అల్లాహ్ నా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 17, JUN 2021 Issue No. 24.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

దుఆను ఆలకించాడు అని నేను భావించాను. కనుక నేను తక్షణమే బైఅత్ ఫారమ్ నింపి ఈ ప్రియమైన జమాఅత్‌లో చేరినాను. కొన్ని రోజుల తర్వాత నేను స్వప్నములో ఇట్లు చూచినాను. రాత్రి చీకటిలో నేను నడుచుచున్నాను. ఒక సజ్జనుడు నా హస్తము పట్టుకొని నడుచుచున్నాడు. మేము సముద్ర తీరమున చేరు కుంటిమి. అక్కడ ఒక నావ యున్నది. అక్కడ మరో మహ వ్యక్తి నిలిచి వున్నట్లు నాకు కనిపించుచున్నాడు. వారు మా రాక కొరకే ఎదురు చూచుచున్నారని అనిపించినది. మేము ముగ్గురం అందులో కూర్చున్నాము. వీరెవరని నేను మనసులో ఊహించుకుంటాను. నన్ను వెంట తీసుకొని వచ్చిన సజ్జనుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను, వీరు ఇమామ్ మహ్దీ మసీహ్ మౌవూద్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం అని తెలిపిరి. అనంతరం ఆ నావ ముందుకు సాగుతు ఒక పడవ వద్దకు చేరుకొనెను. వారిద్దరు నాతో ఇట్లనిరి. ఈ పడవలో ప్రవేశించుము ఈ పడవలో నున్న వారితో కలిసి పొమ్ము. వారే నీ నిజమైన కుటుంబ సభ్యులు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాహిత్యము కూడ ఏ విధముగా హృదయములను ప్రభావితము చేయును. మరాకిష్ నివాసులు అబ్దుల్ అజీజ్ గారిట్లనిరి. నేను చరిత్ర భూగోళ శాస్త్ర కళాశాలలో ఉపన్యాసకుడను. అల్లాహ్ నన్ను అనేక అనుగ్రహములతో వరించెను. నాకు ప్రగతి కూడ లభించెను. గృహము కూడ గలదు. కాని నేను మానసిక దుర్మార్గములో యుంటూ పాపములలో నిమగ్నమై యుంటిని. తుదకు అల్లాహ్ బైఅత్ అనుగ్రహము కలిగించెను. నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదవడం మొదలు పెట్టినాను. ఇవి నా గాయములకు ఔషధము, నా ఆత్మకు చికిత్స అని గ్రహించినాను. తద్వారా ఆత్మ పవిత్రత వైపు నాకు కలత కలిగినది. అల్లాహ్ నన్ను సత్యవంతులలో పరిగణించవలెనని హుజూర్ అన్వర్‌కు వ్రాయాలని భావించినాను.

జపాన్ నుండి మన సదర్ జమాఅత్ ఇట్లు వ్రాసిరి. జమాఅత్ సభ్యులు అమరులైనందున అల్లాహ్ ఏ విధముగా కరుణించుచున్నాడు. షేఖూపూరలో అమరులైన ఖలీల్ అహ్మద్ గారి గురించి నేను ఖుత్బాలో ప్రస్తావించినాను. ఒక జాపానీ మిత్రునికి ఆరు నెలల నుండి ప్రచారము చేయుచున్నాము. నేను అహ్మదీ అగుటకు సిద్ధముగా నున్నానని వారు ఫోన్ చేసినారు. నేను వారిని మస్జిద్‌నకు పిలిపించుకొని బైఅత్ కార్యము పూర్తి చేసినాను. వారు ఈ ప్రాణ త్యాగ విషయము విని బైఅత్ చేయుటకు సంకల్పించిరి. అల్లాహ్ కృపానుసారము వారు ధన త్యాగములో కూడ చేరినారు.

యాద్గీర్ జిల్లా అమీర్ గారిట్లు వ్రాసిరి. నగరమునకు చెందిన మంజూనాథ్ హిందూ మతస్థులు వారు బి.యస్.సి. చదువుచున్నారు. వారి తోటే మన ఒక యువకుడు కూడ చదువుచుండెను. ఒక రోజు నోట్స్ వ్రాసుకొనుటకు వారికి నోట్ బుక్ అవసరముండగా వారు మన యువకుని నోట్ బుక్ తీసుకొనిరి. అందులో మానవత్వము జిందాబాద్, అందరిని ప్రేమించు, ఏవ్వరిని ద్వేషించకు. అని వ్రాసి యుండెను. దానిని చదివి వారి హృదయము చాలా ప్రభావితమయ్యెను. ఇంత అశాంతి ప్రబలిన నేటి కాలములో ఇంత కంటే ప్రియమైన సందేశము వరొక్కటి లేదని వారనిరి. ఈ నినాదము వారి హృదయమును చాలా ప్రభావితము చేసెను. మరింత సమాచారము కొరకు మన జమాఅత్ యువకున్ని ప్రశ్నించిరి. వారికి జమాఅత్ సాహిత్యము అందించబడెను. క్షుణ్ణంగా చదివిన తర్వాత వారికి సంపూర్ణ సంతృప్తి కలిగినది. కనుక మార్చి 2014లో బైఅత్ చేసినారు. అహ్మదీయుల నినాదములే కాదు ఆచరణాత్మకంగా కూడ అనేక సార్లు ఈ విషయమును చెప్పినాను. కేవలము బోధనను చెప్పడంతో ప్రబావము పడదు. ఆచరణలో కూడ చూచినప్పుడే ఆకర్షణ కలుగును. కావున అహ్మదీయునిపై ఇదొక గొప్ప బాధ్యత.

ఈజిప్టు నుండి ఒక మిత్రుడు మహ్మూద్ గారిట్లు వ్రాసిరి. అల్లాహ్ ప్రమాణముగా! మీరు సత్యవంతులు, ప్రపంచము మొత్తం మీ అడుగుజాడలపై నడిచినచో ఎంత బాగుండును. అల్‌హందులిల్లాహ్! మా తండ్రి గారు బైఅత్ చేసినారు. తర్వాత నా సోదరుడు, తర్వాత నా తల్లి, ఆ తర్వాత నేను, నా కజిన్, నా తండ్రి గారి కజిన్ కూడ బైఅత్ చేసినారు.

మరల బూసెయిన మాబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి. గత సంవత్సరము నేను ఆచరణాత్మక సవరణల అంశంపై ప్రసంగాలు ఇచ్చితిని. అందువలన ప్రత్యేకించి ఫజర్ నమాజ్‌లో ఊహకందని విధంగా జమాత్ సభ్యల సంఖ్య అధికమవడం జరిగినది. వాస్తవానికి ఇక్కడి ప్రాంతములో మంచు వర్షం కురవడం వలన చలి అధికంగా ఉంటుంది. కొందరు నూతన అహ్మదీయులు కూడ 40 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణించి ఫజర్ నమాజుకు హజరు అవుతున్నారు, పర్వత ప్రాంతంలో నివసించే మరికొందరు రహదారి కష్టంగా ఉన్నను 10 కిలోమీటర్ల దూరం ప్రయణించి స్వయంగా మరియు తోటి వారందరిని వెంట తీసుకొని నమాజకు చేరుకుంటన్నారు.

అహ్మదీయ్యత్‌లో చేరడం వలన ఎంతటి మార్పులు వస్తున్నాయి. వాతావరణం ఎంత క్లిష్టంగా ఉన్నను నమాజ్‌ల వైపు శ్రద్ధగలదు, మస్జిద్‌లను నిండువిగా చేస్తున్నారు. రెండవ ఉదాహరణ కూడ తెలుపుచున్నాను. మెసిడోనియా నుండి ఒక అహ్మదీ మిత్రుడు ఇలా వ్రాసెను, నా శ్రీమతి పేరు రజా, జల్సా సాలన జర్మనిలో పాల్గొన్నది. అంతకు పూర్వం ఆమె పరదాను పాటించేది కాదు, ఆమె నాకు ఉత్తరం వ్రాసింది. స్త్రీలలో ప్రసంగం వినిన తరువాత నేను పరదాను పాటించడం ప్రారంభించాను, నేటికి కూడ పాటిస్తున్నాను. మరియు జమాఅత్‌లో స్థిరకాలం ఉంటాను అందుకు మీకు ఋణపడి వుంటాను, అంతేగాక అల్లాహ్ అనుగ్రహం వలన విశ్వాసం కూడ పటిష్ఠదశలలో ఉన్నది. ఇలా నూతన అహ్మదీయులు, మరియు ఇస్లాం విద్య నుండి అనాగరికంగా ఉన్న వారందరు అహ్మదియ్యత్‌ను స్వీకరించడంతో అల్లాహ్ అనుగ్రహం వలన స్వచ్ఛమైన ఇస్లాం విద్యపై అచరించుటకు ప్రయత్నం చేస్తారు. అందుకోసమే మన పిల్లలు, యువతులు, స్త్రీలు మనకు ఉన్నటువంటి ఇస్లామీయ సిద్దాంతాలను తప్పక పాటించుటకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఏ వ్యవహరాలను నిర్వర్తించాలని అల్లాహ్ ఆదేశించాడో వాటిన్నంటిని నెరవేర్చడం తప్పనిసరి, అందులో ఒక ప్రధానమైన అంశం పరదా.

అల్లాహ్ తాలా ఏ విధంగా తన నిదర్శనములను చూపిస్తున్నాడు, ఏ విధంగా స్వప్నముల ద్వారా మార్గదర్శనం చేస్తున్నాడు ఏ విధంగా వ్యతిరేకుల వ్యతిరేకతను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.సం)ను స్వీకరించిన వారు విజ్ఞానం సాహిత్యంలో ఆభివృద్ధి చెందుతున్నారు. ఏ విధంగా వారి ఆచరణలో ఉన్నత మార్పులు సంభవిస్తున్నాయి అనే సంఘటనలు నా నివేదికలలో నేను పరిశీలించినచో అనన్య సంఘటనలలో ఇవి కొన్ని మాత్రమే, ఇవన్నియు మానవుని ప్రయత్నం వలన సాధ్యమేనా? కాదు వాస్తవానికి ఈ విషయాలన్ని హజ్రత్ మసీహ్ మౌవుద్ (అ.సం) గారి నిదర్శనంలో అల్లాహ్ యొక్క సహాయ సహకారములు తెల్పుచున్నవి, హజ్రత్ మసీహ్ మౌవుద్ (అ.సం) గారి సత్యతకు నిదర్శనమిస్తున్నవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క భవిష్యవాణీల ప్రకారం చివరి కాలపు ఇమాం ప్రత్యక్షమవడంతో అతని సత్యాన్ని నిరూపించి ఆం హజ్రత్ సల్లలైహు అలైహి వసల్లం స్థాపించిన ధర్మపు గొప్పతనాన్ని నిరూపించుచున్నవి. అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన ధర్మము కొరకు అన్వేషించే వారికి మార్గమును చూపుతు నేడు కూడ దేవుడి అస్థిత్వాన్ని అవగాహన, అర్థం చేసుకొను అవకాశం కల్పించుచున్నవి. దేవుడు ఎక్కడ ఉన్నాడని? అసలు ఉన్నాడా? లేడా? అని ప్రజలు ప్రశ్నించుచున్నారు, సత్యవంతులు, సత్యపురుషులు దేవుడున్నాడని నిరూసిస్తారు, కాని ముసల్మానులు అనబడే వారిపట్ల ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం భవిష్యవాణి ఉన్నప్పటికి దానిని విశ్వసించరు, వారి పేరు గాంచిన పండితుల మాటలు విని నిజాయితిని స్వీకరించుటకు భయపడుతున్నారు, ఒక క్రైస్తవుడికి, ఒక హేతువాదికి, ఒక హిందువుకు కూడ ఈ ఇస్లాం నిజమైనది, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం అంతిమ దైవ ప్రవక్త అనే అవగాహన కల్గినప్పటికి వీరు ముసాల్మనులై యుండి అల్లాహ్‌ను మార్గదర్శకుడిగా చేసుకోవడం బదులు, అతనిని సన్మార్గం యాచించె బదులు, అధిక జనులు ఈ కాలపు అరాచకానికి మూలకారకులు అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైవసల్లం తెల్పిన పండితులను మార్గము చూపమని కోరుచున్నారు, కావున మనము నూతన అహ్మదీయుల సంఘటనలను ఆలకించి మనకోసం, మరియు వారికోసం విశ్వాస వృద్ధికి ప్రార్థన చేస్తూ ముస్లిం సమాజానికి కూడ తెలివి తేటలు ప్రసాదించాలని మరియు ఈ కాలపు ఇమాంను విశ్వసించి వారి ప్రాపంచిక, పరలోక జీవితాన్ని కాపాడుకొను వారలను చేయుమని ప్రార్థించవలెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz